


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 117 | కర్నూలు | శుక్రవారం 23 మే 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## దేశవ్యాప్తంగా 103 రైల్వేస్టేషన్లు పున: ప్రారంభం




హైదరబాద్, మే 22,అంతర్జాతీయ ప్రమాణాలు, అత్యాధునిక హంగులతో దేశవ్యాప్తంగా తీర్చిదిద్దిన 103 అమృత్ స్టేషన్లను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ 103 రైల్వేస్టేషన్లలో హైదరాబాద్‌లోని బేగంపేట్‌తో పాటు కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లతో పాటు ఏపీలోని సూళ్లూరుపేట రైల్వేస్టేషన్ ఉన్నాయి. అమృత్ స్టేషన్ల ప్రారంభోత్సవం సందర్భంగా బేగంపేట స్టేషన్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడారు. అమృత్ భారత్ పథకం కింద రూ 26.55 కోట్ల వ్యయంతో బేగంపేట స్టేషన్‌ను కేంద్రం అభివృద్ధి చేసిందన్నారు. రూ.25.41 కోట్లతో ఓరుగల్లు రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనులు కేంద్రప్రభుత్వం చేపట్టిందని కిషన్ రెడ్డి అన్నారు. అటు రూ. 25.85 కోట్లతో కరీంనగర్ స్టేషన్ అభివృద్ధి చేసింది కేంద్రప్రభుత్వం. ఇక తిరుపతి జిల్లా సూళ్లూరుపేట రైల్వే స్టేషన్‌ను రూ. 15 కోట్ల వ్యయంతో అత్యాధునికంగా తీర్చిదిద్దింది కేంద్రం.అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి చేసిన బేగంపేట రైల్వే స్టేషన్‌ను పూర్తిగా మహిళా ఉద్యోగులే నిర్వహించడం గర్వకారణమన్నారు కిషన్ రెడ్డి. భారతదేశ నారీ శక్తికి ఇది నిదర్శనమని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా రైల్వే వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. దేశంలో 1,300 కంటే ఎక్కువ రైల్వే స్టేషన్లను కేంద్రం ఏకకాలంలో పునరాభివృద్ధి చేస్తోందన్నారు కిషన్ రెడ్డి. తెలంగాణలో కూడా 40 రైల్వే స్టేషన్ల తీర్చిదిద్దుతున్నామన్నారు. 2026 నాటికి, ఈ స్టేషన్లు స్థానిక సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింబించేలా అభివృద్ధి చేయబడతాయన్నారు. ఈ 40 స్టేషన్లతో పాటు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను రూ. 720 కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు.నాంపల్లి (హైదరాబాద్) రైల్వే స్టేషన్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ. 350 కోట్లు కేటాయించింది. వచ్చే ఏడాది ఈ రెండు స్టేషన్‌లను తిరిగి ప్రారంభించనున్నారు. ఈ సంవత్సరం రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు రూ. 5,337 కోట్లు కేంద్రం కేటాయించింది. అలాగే కొమురవెల్లి రైల్వే స్టేషన్ నిర్మాణాన్ని ప్రధానమంత్రి మంజూరు చేశారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ భూమి పూజ చేశారు. ఈ స్టేషన్‌ను ఈ సంవత్సరం దసరా సందర్భంగా కొమురవెల్లి మల్లన్న భక్తులకు అంకితం చేస్తామన్నారు కిషన్ రెడ్డి.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఓఓూ ఫేస్–2 ఆరేడు సంవత్సరాలు ఆలస్యం అయింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి మద్దతు లేకపోయినా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఓఓూ ఫేస్–2 నిర్మాణ పనులు దాదాపు రూ.1,000 కోట్ల వ్యయంతో ప్రారంభమ య్యాయి. యాదగిరిగుట్టకు ఓఓూ ఆమోదం పొందింది. త్వరలో రూ. 400 కోట్లతో పనులు ప్రారంభమవుతాయ న్నారు కిషన్ రెడ్డి. 121 మానవరహిత లెవల్ క్రాసింగ్‌లను తొలగించాం. 203 కొత్త రోడ్ అండర్ బ్రిడ్జిలు, 43 ఖీూఃలు, 45 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను కేంద్రం నిర్మించింది. అభివృద్ధిని తక్కువ చేసి ట్విట్టర్‌లో విమర్శించే మాజీ మంత్రి వాస్తవాలను అర్థం చేసుకోవాలని హితవు పలికారు కిషన్ రెడ్డి. 174 స్టేషన్లలో హై–స్పీడ్ వై–ఫై సౌకర్యం, 88 స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా రూ. 580 కోట్లతో కాజీపేటలో రైల్వే తయారీ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో, తెలంగాణలో రైల్వే అభివృద్ధి విప్లవాత్మక రీతిలో జరుగుతుంది.రాష్ట్రంలోని అనేక రైల్వే ప్రాజెక్టులు ప్రస్తుతం భూసేకరణ సమస్యలను ఎదుర్కొంటున్నాయి, ఇది పురోగతిని నెమ్మదిస్తోంది. చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు అప్రోచ్ రోడ్డు, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ విస్తరణ కోసం భూసేకరణ పెండింగ్‌లో ఉంది. ఈ అభివృద్ధి పనులు వేగంగా జరగాలంటే, రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరించాలి. భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కోరుకుంటున్నట్టు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల పెట్టుబడులతో తెలంగాణలో రైల్వే నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేస్తోందని.. దీనికి ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు కిషన్ రెడ్డి.

## రేషన్ కార్డుల దరఖాస్తుకు గడువు లేదు..

**ఇది నిరంతర ప్రక్రియ**
**ప్రజలు తొందరపడకండి..**
**అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రైస్ కార్డులు**
**పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

విజయవాడ,నూతన రేషన్ కార్డుల దరఖాస్తు మరియు మార్పులు చేర్పులకు గడువు లేదు.. అర్హత ఉన్న వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు అని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఈరోజు విజయవాడ కానూరు సివిల్ సప్లై భవన్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులు దరఖాస్తు మార్పులు చేర్పులకు సంబంధించి గడువు అంటూ ఏమీ లేదని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రైస్ కార్డులు అందిస్తాం అన్నారు.కొత్త రైస్ కార్డుల జారీలో ఎక్కడా ఎటువంటి జాప్యం లేదు. దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లోపే కొత్త కార్డులు అందరికీ ఉచితంగా ఇస్తున్నాం. ఇది నిరంతరం జరిగే ప్రక్రియ అని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా మే 7 నుంచి రైస్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేపట్టమన్నారు. గత రెండేళ్ల నుంచి వీటిని మార్చే అవకాశం రాలేదు అన్నారు. ఈకెవైసీ తప్పని సరి అని కేంద్రం స్పష్టం చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి కార్డును ఈకేవైసీ చేశాం. దేశంలో 95శాతం ఈకేవైసీ పూర్తిచేసుకున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని గుర్తు చేశారు. 4.24.59,028 మందికి ఈకేవైసీ పూర్తి అయ్యింది. 22,59,498 మందికి మాత్రమే ఈకేవైసీ పూర్తికాలేదు. అనేక మంది అప్లికేషన్లు ఇస్తున్నారు. దీంతో సర్వర్ స్లో కావడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఐదు లక్షల అప్లికేషన్లు వచ్చాయి. అరవై వేల మంది కొత్త రైస్ కార్డులు కావాలని దరఖాస్తు చేసుకున్నారు.. ఉన్న కార్డు నుంచి తొలగింపు కోసం 44వేల మంది దరఖాస్తు చేసుకున్నారు.. అడ్రస్లు మార్పులు కోసం 12,500 మంది ధరఖాస్తు చేసుకున్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామ, వార్డు సచివాలయానికి రైస్ కార్డుల డేటాను అనుసంధానం చేయడం జరిగిందన్నారు. గత పదిహేను రోజులుగా ప్రజలు కొంత ఇబ్బందులు పడిన మాట వాస్తవం...సర్వర్ డౌన్ కావడం, సచివాలయాల్లో అప్లికేషన్లు పూర్తిగా తీసుకోలేక పోవడం వంటి వాటితో ఇబ్బంది కలిగిన విషయం మా దృష్టికి వచ్చిందన్నారు.. సాంకేతికపరమైన లోపాలతో వల్ల ఇబ్బంది కలిగినందుకు ప్రజలకు క్షమాపణ చెబుతున్నాం. మూడు రోజులుగా కమిషనర్, ఇతర అధికారులు ఖాళీ లేకుండా పని చేస్తూ..అందరితో మాట్లాడి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తున్నారు. ప్రజలకు మెరుగైన



సేవలు కల్పించేందుకు చర్యలు చేపట్టారు. 4,24,59,128 మందికి జూన్ మాసంలో మేమే ఉచితంగా రైస్ కార్డులను అందజేస్తున్నాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారు ఎవరూ ఆందోళన చెందకండి.. మార్పులు చేసే సమయంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి.కార్డుదారుల సమాచారం డేటా బేస్ లో పెట్టి.. ప్రజలకు స్మార్ట్ రైస్ కార్డులు అందిస్తాం అని స్పష్టం చేశారు.మ్యారెజ్ సర్టిఫికేట్ అవసరం లేదు.. పెళ్లి సంబంధించి ఫొటో కూడా అక్కర్లేదు. రైస్ కార్డులో మార్పులు చేర్పులకు సంబంధించి మ్యారెజ్ సర్టిఫికేట్ అవసరం లేదు అని తెలిపారు.. పెళ్లి సంబంధించి ఫొటో కూడా అక్కర్లేదు అన్నారు. వాటితో సంబంధం లేకుండా దరఖాస్తులు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. కొన్ని ప్రాంతాలలో ఈ కారణాలతో దరఖాస్తులు వెనక్కి ఇస్తున్నట్లు తెలిసింది.. ఇక అలా చేయకండి అన్నారు.కార్డులో కొత్తగా పేర్లు ఎక్కించాలన్నా కూడా పరిశీలించి వెంటనే నమోదు చేయాలని సూచించారు. ఒక పేరు తొలగించాలంటే.. తప్పకుండా డాక్యుమెంట్ ప్రూఫ్ ఉండాలి. పేరు తొలగింపు సంబంధించి డెత్ కేసులకు మాత్రమే ప్రస్తుతం పరిమితం చేస్తున్నామన్నారు. ప్రజలు ఇతర రాష్ట్రాలలో, ఇతర దేశాలలో ఉంటే.. వారి రేషన్ కార్డులు సరైన కారణం ఉంటే డిలీట్ చేసేందుకు ఆప్షన్ ఇస్తున్నాం.మహిళలు, స్త్రీలుతో పాటు, ట్రాన్స్ జెండర్స్ కు కూడా అవకాశం కల్పించాం.కుటుంబ సభ్యుల్లో హెడ్ ఆఫ్ ది ఫ్యామిలీ మార్పులు కూడా చేస్తున్నాం. క్షేత్రస్థాయిలో మాకు వస్తున్న ఫీడ్ బ్యాక్ ను బట్టి ఎప్పటికప్పుడు ప్రజలకు ఇబ్బంది లేకుండా మార్పులు చేస్తున్నట్టు వివరించారు. రైస్ కార్డు సరెండర్ చేయాలను కుంటే.. కుటుంబం మొత్తం కలిపి చేయవచ్చు అని తెలిపారు. కానీ కొంతమంది ఆ కార్డులో వ్యక్తులను మాత్రమే తొలగించాలని చూస్తున్నారు.. అది ఇప్పుడే సాధ్యం కాదు అన్నారు.వారం రోజుల్లో దీనిపై ఒక నిర్ణయం తీసుకుంటాం. సర్వర్ సమస్యలతో చాలాసార్లు ఇబ్బందులు పడుతున్నారుత్వరలోనే దీనిని సరి చేసి.. మెరుగైన సేవలు అందిస్తున్నాం.

## రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలి..

**అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు**

అమరావతి: వరీసాగు, ఆయా పంటల సాగు ప్రణాళికలపై వ్యవసాయశాఖ అధికారులు దృష్టి పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించారు. పంటలు, గిట్టుబాటు ధరలపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. కేబినెట్ సబ్ కమిటీతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ మేరకు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లు ఎలాఉన్నాయో...ఏపంటలు సాగు చేయాలో రైతులకు ముందే చెప్పాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.డిమాండ్ ఉన్న పంటలను మాత్రమే సాగయ్యేలా చూసి.. రైతులునష్టపోకుండా చూడాలని కోరారు. హెచ్డీ బర్లే పొగాకు మెట్రిక్ టన్నుకు రూ.12,000,



కోకో కేజీకి రూ.500 ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. పొగాకు, కోకో పంటలను ఆయా కంపెనీలు కొనుగోళ్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పంటకు మద్దతు ధర కన్నా తగ్గితే రైతులను నేరుగా ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. హెచ్డీ బర్లే – వైట్ బర్లే పొగాకును టొబాకో బోర్డులో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని చెప్పారు. రైతులు నష్టపోకుండా ఈ ఏడాది హెచ్డీ బర్లే పొగాకు రకానికి క్రాప్ హాలీడే ఇస్తున్నట్లు ప్రకటించారు. ప్యూర్ జ్యూస్‌లపై జీఎస్టీ తగ్గింపునకు కృషి, మిడ్ డే మీల్స్, టీటీడీ ప్రసాదంగా మ్యాంగో జ్యూస్ ఇస్తున్నట్లు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఢిల్లీలో రెండురోజుల పాటు సీఎం చంద్రబాబు పర్యటన

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. శుక్ర, శనివారాల్లో పలువురు కేంద్రమంత్రులను ఢిల్లీలో కలవనున్నారు. సాయంత్రం ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు బయలుదేరి వెళ్లారు. గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లారు. ఈరోజు రాత్రి 8గంటలకు ఢిల్లీకి చేరుకోనున్నారు. రేపు(మే23) రక్షణ, హోం, ఆర్థిక, జలశక్తి, ఎలక్ట్రానిక్స్ ఐటీ, శాస్త్ర సాంకేతిక, వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రులతో సమావేశం కానున్నారు. మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్, నీటి వనరుల నిర్వహణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంపై దృష్టి సారించనున్నారు.నూతన క్రిమినల్ చట్టాల అమలు తీరుతెన్నులపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్వహించే



సమీక్షకు సీఎం చంద్రబాబు హాజరు కానున్నారు. రేపు(శుక్రవారం) ఉదయం 10గంటలకు పునరుత్పాదక ఇంధన శాఖా మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశం అవుతారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఏపీకి సహకారం అందించాలని కోరనున్నారు. ఉదయం 11 గంటలకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమవుతారు. ఃఇఒ డిఫెన్స్ కాంప్లెక్స్, ఊంఒ–ంఓఅం కార్యక్రమం, ఆంధ్రప్రదేశ్‌లో వ్యూహాత్మక రక్షణ, ఏరోస్పేస్ ప్రాజెక్టులపై చర్చించనున్నారు. మధ్యాహ్నం 12గంటలకు జలశక్తి శాఖా మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అవుతారు.మధ్యాహ్నం 1 గంటకు చంద్రబాబును సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ కలవనున్నారు. సాయంత్రం 3 గంటలకు ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చిస్తారు. సాయంత్రం 4 గంటలకు కేంద్ర హోం మంత్రి అధ్యక్షతన కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై సమీక్షకు హాజరుకానున్నారు. రాత్రి 9గంటలకు చంద్రబాబును కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కలవనున్నారు. 24వ తేదీన భారత్ మండపంలో జరిగే నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశానికి సీఎం చంద్రబాబు, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ హాజరుకానున్నారు.

## ఏ స్కామ్ లేకున్నా ఏదో స్కామ్ ఉన్నట్టు చూపారు: జగన్

అమరావతి: ఏ స్కామ్ లేకున్నా, ఏదో స్కామ్ ఉన్నట్టు చూపారని ఎపి వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రజలతో కలిసి కలెక్టర్లకు వినతిపత్రాలు ఇస్తామని జగన్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీలపై నిరసన కార్యక్రమం చేపడతామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే నెల 4న వెన్నుపోటు దినం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొనాలని జగన్ కోరారు. కూటమి ప్రభుత్వం 2015- 19 మధ్య 5 కంపెనీలకు 69 శాతం ఆర్డర్లు ఇచ్చారని చెప్పారు. కొన్ని బ్రాండ్ లకు మాత్రమే డిమాండ్ సృష్టించారని,



లాటరీ పేరుతో రిగ్గింగ్ చేసి మద్యం షాపులు దోచుకున్నారని మండిపడ్డారు. 11 మంది జర్నలిస్టులపై దాడులు చేసారని, 8 మందిని జైలుకు పంపారని విమర్శించారు. 2,466 మంది వైసిపి శ్రేణులపై అక్రమ కేసులు పెట్టారని, 766 మంది కార్యకర్తలపై దాడులు జరిగాయని అన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగంలో 390 మంది హత్యకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

## సంపాదకీయం

# సర్వోన్నత వ్యవస్థల మధ్య ఎందుకీ సంవాదం

మన దేశంలో పరిపాలన రాజ్యాంగం ప్రకారం జరుగుతుంది. ఈ దేశంలో నియంతృత్వానికి చోటు లేదు. ఏకచత్రాధిపత్యానికి అవకాశం లేదు. ప్రజాస్వామ్యయుతంగా పరిపాలన సాగాలని రాజ్యాంగంలో అనేక నిబంధనలు పొందుపరిచారు.సాధారణంగా రాజ్యాంగం ఇచ్చిన నిర్వచనం ప్రకారం రాష్ట్రపతి అంటే ఈ దేశానికి సర్వస్వం. ఒకరకంగా రాష్ట్రపతిని నిలువెత్తు రాజ్యాంగానికి ప్రతీకగా భావించాల్సి ఉంటుంది. మనదేశంలో వెలువడే ప్రతి ఉత్తర్వు పైన రాష్ట్రపతి సంతకం కచ్చితంగా ఉంటుంది. పరిపాలనలో నేరుగా జోక్యం చేసుకోకపోయినప్పటికీ.. వ ఎనదేశంలో సాగుతున్న పరిపాలన మొత్తం రాష్ట్రపతి కనుసన్నల్లోనే నడుస్తూ ఉంటుంది. మన దేశానికి సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తికి రాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అలాగే సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి రాష్ట్రపతి తో ప్రమాణ స్వీకారం చేస్తారు. ఇక మన దేశానికి సంబంధించి ప్రధాన న్యాయమూర్తిని డిసైడ్ చేసే రైట్.. దానికి సంబంధించిన అఫీషియల్ గెజిట్ డిక్లేట్ చేసే రైట్ ఇండియన్ ప్రెసిడెంట్ కు ఉంటుంది. అంతేకాదు ఎంతటి గొప్ప గొప్ప స్థానంలో ఉన్న వ్యక్తులైనైనా సరే.. వారు తప్పులు చేస్తే అభిశంసించి ఆస్థానం నుంచి బయటికి పంపించే అధికారం కూడా మన దేశ పార్లమెంటుకు ఉంటుంది. దానికి ఆమోదముద్ర వేసే హక్కు కూడా రాష్ట్రపతికి ఉంటుంది.. ఇలా చెప్పుకుంటూ పోతే మన రాజ్యాంగంలో ఎన్నో విశేషాలు.. ఎన్నో విశిష్టమైన నిబంధనలు కనిపిస్తూనే ఉంటాయి.మన దేశంలో వ్యవస్థలన్నీ అత్యంత కీలకంగా ఉంటాయి. అలాగని ఒక వ్యవస్థ గొప్పది.. ఇంకో వ్యవస్థ తక్కువని రాజ్యాంగం చెప్పలేదు. ఇక మన దేశానికి సంబంధించి ముఖ్యంగా మూడు కీలక వ్యవస్థలు ఉంటాయి. శాసన, న్యాయ, కార్య నిర్వహణ వ్యవస్థలు కలిసికట్టుగా పనిచేస్తాయి. అయితే రాజ్యాంగం ప్రకారం న్యాయ వ్యవస్థకు ఒక అదనపు అధికారం ఉంటుంది. రాజ్యాంగం ప్రకారం ఏ నిర్ణయమైనా సరే అమలు జరుగుతున్న తీరును పరిశీలించడం.. ఒకవేళ ప్రతికూల పరిస్థితులు ఎదురైతే నేరుగా రంగంలోకి దిగడం.. కీలకమైన నిర్ణయాలు తీసుకోవడం వంటి హక్కులు సర్వోన్నత న్యాయస్థానానికి ఉంటాయి. దేశం ఏదైనా కష్టకాలంలో ఉన్నప్పుడు కీలక నిర్ణయాలు తీసుకోవాలనుకుంటే రాష్ట్రపతి కార్యాలయం న్యాయవ్యవస్థను సంప్రదిస్తుంది. అవసరమైతే ఏవైనా సలహాలు తీసుకుంటుంది.ఇంతటి దృఢమైన రాజ్యాంగ ఉన్న మనదేశంలో.. నష్టపోగా కొత్త సమస్య ఏర్పడింది. అది కూడా రాజ్యాంగం ఆధారంగానే తలెత్తింది. అదేంటంటే రాష్ట్రపతి గవర్నర్లకు సంబంధించిన నిర్ణయాధికారాల విషయంలో ఒక బార్డర్, టైం పీరియడ్ విధించవచ్చా.. దానిని న్యాయ వ్యవస్థ శాశించగలదా అనేది చర్చకు దారితీస్తోంది. ఇక ఈ విషయం మీద దేశ సర్వోన్నత న్యాయస్థానం మూడు నెలల కాలంలో.. తన వద్దకు వచ్చిన ఒక దస్త్రాన్ని వెంటనే పూర్తిచేసి పంపాలని డెడ్ లైన్ విధించింది. ఒకవేళ అలా చేయని పక్షంలో ఆ బిల్లును ఓకే చేసినట్టుగానే భావించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.ఎప్పుడైతే ప్రధాన న్యాయస్థానం ఆ మాట చెప్పిందో.. రాష్ట్రపతి రంగంలోకి దిగారు. సుప్రీంకోర్టుకు ఈ విషయంలో ఏకంగా ఒక లెటర్ రాశారు. దీంతో దేశంలో అత్యంత బలవంతమైన రాజ్యాంగ వ్యవస్థల మధ్య ఇది సంకట పరిస్థితిని తీసుకొచ్చింది.. రాష్ట్ర పరిపాలనలో కీలకమైన గవర్నర్లు పంపించే బిల్లుల విషయంలో.. ఏదైనా ఒక నిర్ణయం తీసుకోవడానికి డెడ్ లైన్ విధిస్తూ సర్వోన్నత నేస్తానం ఇచ్చిన తీర్పుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు. అంతేకాదు సర్వోన్నత న్యాయస్థానానికి ఏకంగా పద్నాలుగు ప్రశ్నలు సంధించారు. అంతేకాదు తన అధికార పరిధిని ప్రశ్నించి.. ఏకంగా కాల పరిమితి విధించే స్థాయి సర్వోన్నత న్యాయస్థానానికి ఉందా అని రాష్ట్రపతి ఒక ధర్మ సందేహాన్ని వ్యక్తం చేశారు. తమిళనాడు ప్రభుత్వం, ఆ రాష్ట్ర గవర్నర్ మధ్య ఏర్పడిన వివాదం సర్వోన్నత న్యాయస్థానం దాకా వెళ్ళింది.. అయితే గవర్నర్లు పంపించే బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి రాజ్యాంగం లోని 201 అధికరణ ప్రకారం ప్రెసిడెంట్ కు డెడ్ లైన్ విధించింది. అయితే ఈ విషయంపై రాష్ట్రపతి సుప్రీంకోర్టుకు ఏకంగా ప్రశ్నావళిని సంధిస్తూ మే 13న ఒక లెటర్ రాశారు. కాదు అందులో 143 అధికరణ ప్రకారం గవర్నర్లు, రాష్ట్రపతికి డెడ్లైన్ విధించే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా అని ఆమె ప్రశ్నించారు. అధికరణ 201 కింద ఇండియన్ ప్రెసిడెంట్ డిసైడ్ చేసే నాన్ ఆబ్జెక్షన్స్ పై సర్వోన్నత న్యాయస్థానం డిఫరెంట్ వెర్ డిక్ట్స్ ఇచ్చిందని రాష్ట్రపతి గుర్తు చేశారు. దీనిపై లెఫ్ట్ పార్ట్ లతోపాటు, తమిళనాడు సీఎం స్టాలిన్ కూడా విమర్శలు చేశారు.. సర్వోన్నత న్యాయస్థానాన్ని రాష్ట్రపతి ఎలా వివరణ కోడతారని వారు ప్రశ్నించారు..ఒక రకంగా చూస్తే పార్లమెంట్లో ఎలాంటి చట్టం చేయాలనే విషయంపై ఎవరూ జోక్యం చేసుకోలేరు. చేసిన చట్టానికి సంబంధించి ఓకే చెప్పే విషయంలో ప్రెసిడెంట్ రైట్స్ ను క్వశ్చన్ చేయలేరని ఇంటలెక్చువల్స్ అభిప్రాయపడుతున్నారు.. కొన్ని చట్టాలు రాజ్యాంగానికి సంబంధించి అనుకూలంగా ఉండకపోవచ్చు. ప్రజల ప్రయోజనాలకు ఇబ్బందికరంగా ఉండొచ్చు. అయితే ఇలాంటి చట్టాలను నిలుపు చేయాల్సిన అవసరం ఉంటుందని కొంతమంది అంటుంటే.. అయితే ఒక పకడ్బందీగా ప్రయోజనాలు దూరమవుతాయని వాదించేవారు కూడా ఉన్నారు.. రాష్ట్రపతి రాసిన లేఖలో.. ఏకంగా ప్రశ్నల పరంపర ఉన్న నేపథ్యంలో.. సర్వోన్నత న్యాయస్థానం ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.

# కుంకీ ఏనుగుల రాక

### రెండు దశాబ్దాల సమస్యకు పరిష్కారం

తిరుపతి, విజయనగరం మే 22,ఆపరేషన్ కుంకీ ఏనుగులు పూర్తైంది. అడవి ఏనుగుల దాడులతో ఇబ్బందులు పడుతున్న ఏపీ రైతులకు ఇక ఊరట లభించనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి ఫలించి.. కర్ణాటక నుంచి నాలుగు కుంకీ ఏనుగులు ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయి. బెంగళూరులోని విధానసౌదలో జరిగిన కార్యక్రమంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో కుంకీ ఏనుగులను కర్ణాటక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అప్పగించింది. వాస్తవానికి ఆరు కుంకీ ఏనుగులను అప్పగించాల్సి ఉన్నప్పటికీ.. రెండు ఏనుగుల ఆరోగ్య కారణాల రీత్యా తొలి విడతగా నాలుగు కుంకీ ఏనుగులను అప్పగించారు. మరో విడతలో మరో రెండు కుంకీ ఏనుగులను అప్పగించనున్నారు.కర్ణాటక ప్రభుత్వం దేవా, కృష్ణ, అభిమన్యు, మహేంద్ర అనే నాలుగు కుంకీ ఏనుగులను ఆంధ్రప్రదేశ్‌కు అప్పగించింది. వీటిని పలమనేరులోని ఎలిఫెంట్ హబ్‌కు తరలిస్తారు. కర్ణాటకకు చెందిన మావటీలు రెండు నెలలపాటు కుంకీ ఏనుగులతో ఉండి ఆంధ్రప్రదేశ్ మావటీలకు వాటి సంరక్షణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.కుంకీ అనేది పర్షియన్ పదం నుంచి వచ్చింది. కుమక్ అనే పర్షియన్ పదం నుంచి కుంకీ ఉద్భవించింది. కుమక్ అంటే పర్షియన్‌లో సాయం అని అర్థం. బెంగాల్ నుంచి తమిళనాడు వరకూ ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలలో కుంకీ ఏనుగుల వినియోగం ఎక్కువ.ఏపీలోని సరిహద్దు ప్రాంతాల్లో గజరాజుల సంచారం ఎక్కువ. ముఖ్యంగా తిరుపతి, చిత్తూరు వంటి జిల్లాలలో ఏనుగుల సంచారం అధికం. అడవి ఏనుగులు గుంపులు గుంపులుగా అడవిలో నుంచి వచ్చి పంట పొలాలపై పడి నష్టం కలిగించే ఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి కొన్ని సందర్భాల్లో ఊర్లల్లోకి కూడా ప్రవేశించి దాడులు చేస్తున్న ఘటనలు అప్పుడప్పుడూ చోటుచేసుకుంటున్నాయి. గడిచిన 20 ఏళ్లుగా ఈ సమస్య ఏపీ సరిహద్దు ప్రాంతాల వాసులను వేధిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కుంకీ ఏనుగులను ఏపీకి అప్పగించేలా కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపారు. ఈ చర్చలు ఫలించి కుంకీ ఏనుగులు ఏపీకి వస్తున్నాయి.అడవి ఏనుగులను అడ్డుకుని, తరిమికొట్టేలా కుంకీ ఏనుగులకు ప్రత్యేక శిక్షణ అందిస్తారు. ఎక్కడైనా అడవి ఏనుగుల గుంపు దాడికి దిగితే.. కుంకీ ఏనుగులను అక్కడ రంగంలోకి దింపుతారు. ఏనుగుల గుంపును అడ్డుకోవటంలో, వాటిని తరిమికొట్టడంలో కుంకీ ఏనుగులకు ప్రత్యేక ట్రైనింగ్ ఇస్తారు. అలాగే గాయపడిన, లేదా అడవిలో ఎక్కడైనా చిక్కుకున్న అడవి ఏనుగును రక్షించడానికి కూడా కుంకీ ఏనుగులను ఉపయోగిస్తారు.కుంకీ ఏనుగులుగా సాధారణంగా మగవాటినే ఎంపిక చేస్తారు. మగ ఏనుగులు మాత్రమే అడవిలో ఒంటరిగా తిరుగుతుంటాయి. అలాగే కుంకీ ఏనుగులుగా వ్యవహరించాలంటే బలంగా, శారీరకంగా దృఢంగా ఉండాలి. భారీ వస్తువులను మోసే పనులకు, అటవీ ప్రాంతాలలో రవాణాకు వీటిని ఉపయోగిస్తారు. దీంతో బలంగా ఉండే మగ ఏనుగులను మాత్రమే చిన్నప్పుడే కుంకీ ఏనుగులుగా ఎంపిక చేసి.. కొన్ని నెలల పాటు శిక్షణ ఇస్తారు. ఆ తర్వాత మాత్రమే కుంకీ ఏనుగులుగా ఆపరేషన్ల కోసం ఉపయోగిస్తారు. మదపుటేనుగులను అడ్డుకుని అడవిలోకి తరిమికొట్టేందుకు వీటిని ప్రత్యేక శిక్షణ ఇస్తారు.మనుషుల ఆదేశాలను కచ్చితంగా పాటించేలా కుంకీ ఏనుగులకు ప్రత్యేక శిక్షణ అందిస్తారు. మాహుత్ (ఏనుగు సంరక్షకుడు) ఇచ్చే ఆదేశాలను అర్థం చేసుకుని ఈ కుంకీ ఏనుగులు పనిచేస్తాయి. ఈ ఏనుగులు మనుషులతో సన్నిహితంగా ఉంటాయి. అలాగే ఇతర ఏనుగులతో కూడా సామరస్యంగా కలిసిపోతాయి. సాధారణంగా ఆసియా ఏనుగులను కుంకీ ఏనుగులుగా ఎంపిక చేస్తుంటారు. అయితే మగ ఏనుగులు "మస్త్" అనే హార్మోనల్ దశలోకి వెళ్లినప్పుడు చాలా ఆక్రోశంగా మారతాయి. ఈ సమయంలో అవి ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ఈ సమయంలో వాటికి శిక్షణతోపాటు నిగ్రహించడానికి అనుభవజ్ఞులైన మహత్‌లు అవసరమవుతారు

# దౌత్య యుద్ధం మొదలైంది




న్యూఢిల్లీ, మే 22, (న్యూస్ పల్స్)పాకిస్థాన్ ప్రోత్సహిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని అంతర్జాతీయ వేదికలపై బహిర్గతం చేసేందుకు భారత్ 'ఆపరేషన్ సిందూర్ ఔట్‌రీచ్' పేరుతో దౌత్య యుద్ధాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలు, మాజీ దౌత్యవేత్తలతో కూడిన అఖిలపక్ష బృందాలు మే 21న 33 దేశాలకు పర్యటనలు చేపట్టాయి. ఈ బృందాలు ఐక్యరాష్ట్ర సమితి (ఐరాస) భద్రతా మండలి సభ్య దేశాలతోపాటు భవిష్యత్తులో ఈ మండలిలో చేరే అవకాశం ఉన్న దేశాలను లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ పర్యటనల ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద సహకారాన్ని బహిర్గతం చేయడంతో పాటు, భారత్ దృఢమైన వైఖరిని అంతర్జాతీయ సమాజానికి వివరించడం లక్ష్యంగా ఉంది.ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించారు. ఈ దాడికి బాధ్యత వహిస్తూ, పాకిస్థాన్ ఆధారిత ఉగ్రవాద సంస్థలు ఉన్నాయని భారత్ ఆరోపించింది. దీనికి ప్రతీకారంగా, భారత సైన్యం మే 7 నుంచి?10 వరకు 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టి, పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని 9 ఉగ్రవాద శిబిరాలను నాశనం చేసింది. ఈ ఆపరేషన్‌లో 13 వైమానిక స్థావరాలు, జాతీయ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, వందలాది డ్రోన్లు, 70 మందికి పైగా పాక్ సైనిక సిబ్బంది హతమయ్యారు. పాకిస్థాన్ ఎదురుదాడి ప్రయత్నాలను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది, పాకిస్థాన్ ఉగ్రవాద సహకారాన్ని అంతర్జాతీయంగా బహిర్గతం చేసేందుకు భారత్ ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఈ బృందాలు 33 దేశాల్లో పర్యటించి, ఆయా దేశాల ప్రభుత్వాధినేతలు, పార్లమెంటేరియన్లు, మేధావులు, మరియు మీడియా ప్రతినిధులతో సమావేశమై భారత్ దృక్పథాన్ని వివరిస్తాయి. మే 21, 2025న ఈ పర్యటనలు ప్రారంభమయ్యాయి, ఇందులో రెండు బృందాలు జపాన్, యూఏఈకి బయల్దేరాయి.

సంజయ్ ఝా బృందం: జేడీయూ ఎంపీ సంజయ్ ఝా నేతృత్వంలోని ఈ బృందం జపాన్, ఇండోనేసియా, మలేసియా, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో పర్యటిస్తుంది. ఈ బృందంలో బీజేపీ ఎంపీలు అపరాజితా సారంగి, బ్రిజ్లాల్, హేమాంగ్ జోషి, ప్రధాన్ బారువా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ, సీపీఎం నేత జాన్ బ్రిట్టాస్, కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్, మరియు మాజీ దౌత్యవేత్త మోహన్ కుమార్ ఉన్నారు.

శ్రీకాంత్ శిందే బృందం: శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే నేతృత్వంలోని ఈ బృందం డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సియెర్రా లియోన్, లెబీరియాలో పర్యటిస్తుంది. ఈ బృందం మే 21 రాత్రి 9 గంటలకు యూఏఈకి బయల్దేరనుంది.

33 దేశాల ఎంపిక..

ఈ 33 దేశాల ఎంపిక వెనుక ఒక వ్యూహాత్మక ఉద్దేశం ఉంది. బీజేపీ ఎంపీ అపరాజితా సారంగి వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ దేశాలలో 15 ఐరాస భద్రతా మండలి సభ్య దేశాలు (5 శాశ్వత సభ్య దేశాలు: అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, 10 తాత్కాలిక సభ్య దేశాలు) ఉన్నాయి. మిగిలిన దేశాలు భవిష్యత్తులో భద్రతా మండలిలో చేరే అవకాశం ఉన్నవి లేదా అంతర్జాతీయ వేదికలపై భారత్ దృక్పథాన్ని సమర్థించే దేశాలు. విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ మంగళవారం (మే 20, 2025) ఈ బృందాలతో సమావేశమై, ఈ దేశాల ఎంపిక వెనుక ఉన్న వ్యూహాత్మక కారణాలను వివరించారు. ఈ దేశాలు ఐరాసలో భారత్ దౌత్య ప్రభావాన్ని పెంచడంలో, పాకిస్థాన్‌పై ఒత్తిడి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.

దౌత్య యుద్ధం లక్ష్యాలు

ఈ అఖిలపక్ష బృందాలు ఆయా దేశాలలో నిర్వహించే చర్చల ద్వారా కింది లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నిస్తాయి..

పాకిస్థాన్ ఉగ్రవాద సహకారం బహిర్గతం: పహల్గాం దాడి వంటి ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ అందిస్తున్న మద్దతును ఆధారాలతో సహా వివరించడం.

# ఏపీలో మరో గ్రీన్ ఫీల్డ్

విశాఖపట్టణం, మే 22, విశాఖపట్నం నగరాన్ని ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమీ రింగ్ రోడ్డు నిర్మించాలని నిర్ణయించారు. 85 కిలోమీటర్ల మేర ఆరు వరుసలుగా ఈ రోడ్డు ఉండనుంది. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు అర్ధ చంద్రాకారంలో దీనిని నిర్మించాలని యోచిస్తున్నారు. దీనికి సంబంధించిన ప్రణాళికలను వీఎంఆర్‌డీఏ సిద్ధం చేస్తోంది. త్వరలోనే విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టు పనులు కూడా ప్రారంభం కానున్నాయి. విశాఖపట్నం నగరాన్ని ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దుతామన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో విశాఖపట్నం అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటోంది. పట్టణ రవాణా, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల ఏర్పాటు, గృహ నిర్మాణం వంటి రంగాలలో విశాఖపట్నంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతోంది. ఈ క్రమంలోనే విశాఖ నగరానికి మణిహారంగా నిలిచేలా సెమీ రింగ్‌రోడ్డు నిర్మించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ ఈ విషయాన్ని వెల్లడించారు. హైదరాబాద్ రింగ్ రోడ్డు తరహాలో విశాఖలో సెమీ రింగ్‌రోడ్డు నిర్మించనున్నట్లు నారాయణ వెల్లడించారు.అలాగే విశాఖపట్నం మెట్రో నిర్మాణ పనులను అక్టోబర్ నెల నుంచి మొదలు పెట్టనున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. విశాఖ మెట్రోకి సంబంధించి డబుల్ డెక్కర్ మెట్రో కింద కేంద్రానికి డీపీఆర్ ఇచ్చినట్లు వివరించారు. మరోవైపు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులను వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని నారాయణ తెలిపారు. భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానంగా 22 రోడ్లు ప్రతిపాదించామని.. అందులో 15 రోడ్లు పూర్తి అవుతున్నాయన్నారు. 115 రోజుల్లో మిగిలిన రోడ్లను పూర్తిచేస్తామని వెల్లడించారు.మరోవైపు ఏపీ రాజధాని అమరావతిలో రింగ్ రోడ్డు నిర్మాణం తలపెట్టిన సంగతి తెలిసిందే. అమరావతి రింగ్ రోడ్డు తరహాలో విశాఖలోనూ రింగ్ రోడ్డు నిర్మించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. అయితే సముద్రం, కొండలు అడ్డంకిగా ఉన్న నేపథ్యంలో విశాఖలో సెమీ రింగ్ రోడ్డు నిర్మించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.ఈ నేపథ్యంలోనే చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. మరోవైపు విశాఖ మధ్య నుంచి నేషనల్ హైవే వెళ్తోంది. అలాగే విశాఖపట్నం నుంచి భోగాపురం వరకూ కేంద్రం కోస్టల్ కారిడార్ ప్రతిపాదన చేసింది. దీంతో సగం రింగ్ రోడ్డు ప్లానింగ్ జరిగినట్టేనని అధికారులు చెప్తున్నారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి నుంచి తాళ్లపాలెం, అనకాపల్లి, కొత్తవలస మీదుగా విజయనగరం నుంచి భోగాపురాన్ని కలుపుతూ మిగతా సగం రింగ్ రోడ్డు నిర్మించాలని వీఎంఆర్‌డీఏ అధికారులు భావిస్తున్నారుఅనకాపల్లి, విశాఖపట్నంలతో కలవకుండా వాటిపై నుంచి విజయనగరం మీదుగా భోగాపురం వరకు అర్ధ చంద్రాకారంలో ఈ రింగ్ రోడ్డు నిర్మించాలని ఆలోచన చేస్తున్నారు. ఆరు వరుసలుగా మొత్తం 85 కిలోమీటర్ల మేరకు ఈ సెమీ రింగ్ రోడ్డు నిర్మించాలని వీఎంఆర్డీఏ భావిస్తోంది. అనకాపల్లి-పెందుర్తి-ఆనందపురం మీదుగా భోగాపురం ఎయిర్‌పోర్టు వరకూ ఈ సెమీ రింగ్ రోడ్డు వస్తుందని వీఎంఆర్డీఏ అధికారు?ల చెప్తున్నారు. సెమీ రింగ్ రోడ్డు నిర్మా?ణానికి అవసరమైన అలైన్‌మెంట్‌తో పాటుగా రింగ్ రోడ్డు పొడవు, వెడల్పు, నిర్మాణానికి అవసరమైన భూములు, వంతెనలు వంటి అంశాలపై అధ్యయనం చేసి రిపోర్టు తయారు చేయడానికి వీఎంఆర్‌డీఏ ఇప్పటికే కన్సల్టెంట్లను ఆహ్వానించింది.

# వైకాపా నేతపై కాల్వ శ్రీనివాసులు ఫైర్

అనంతపురం,వైకాపా నేత శివరామిరెడ్డిపై ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ఫైర్ అయ్యారు. ఐదేళ్ల వైకాపా పాలనలో హంద్రీనీవా పనులపై నిర్లక్ష్యాన్ని ఎండగడ తారనే భయంతోనే ఉరవకొండ నుండి పలాయనం చిత్తగించారని ధ్వజమెత్తారు. ప్రజా సమక్షంలో చెప్పుకోలేని దద్దమ్మలు మరోసారి తమనేత, ముఖ్యమంత్రి చంద్రబాబు క్రియశీలతను సందేహించినా, లేనిపోని అభాండాలు వేయాలని ప్రయత్నించినా సహించేదిలేదని హెచ్చరించారు. శివరామిరెడ్డి వైఖరిపై కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.వైకాపా ప్రభుత్వంలో హంద్రీనీవా ప్రాజెక్టు పనులు పూర్తిగా ఆగిపోయాయని ధ్వజమెత్తారు. రాయలసీమ దత్త పుత్రుడు, దివంగత నేత స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆలోచన నుండే ఈ ప్రాజెక్టు రూపకల్పన జరిగిందని వివరించారు. 1996 లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో పనులు ప్రారంభమయ్యాయన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వేగం పుంజుకొన్నాయని, అయితే అదే స్థాయిలో అవినీతి, అక్రమాలు జరిగాయని దుయ్యబట్టారు.

# జూన్ 4 న వెన్నుపోటు దినం

విజయవాడ, మే 22 చంద్రబాబు సర్కారు పూర్తిగా కుంభకోణాల్లో కూరుకుపోయిందని ఆరోపించారు వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాజధాని అమరావతి నుంచి ఇసుక వరకు అన్నింటిలో స్కామ్‌లు నడిపిస్తున్నారని అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన జగన్... చంద్రబాబు ఏడాది పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చారు. అవినీతి, స్కాములు, దోపిడీ, అప్పులు, రెడ్‌బుక్ రాజ్యాంగం, బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. సంపద సృష్టిస్తామని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు విపరీతంగా దోపిడీకి పాల్పడుతున్నారని జగన్ విమర్శలు చేశారు. పాలనలోకి వచ్చి ఏడాది అయినా సంపద సృష్టించకోపోవడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధి పడిపోయిందన్నారు. సంక్షేమం పూర్తిగా ఆగిపోయిందని వెల్లడించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేవలం ప్రకటనలు, మోసాలు, ప్రత్యర్థులపై ఆరోపణలతోనే కాలం గడిపారని మండిపడ్డారు. చంద్రబాబు పాలనలోకి వచ్చిన తర్వాత ప్రజల కొనుగోలు శక్తి పూర్తిగా పడిపోయిందన్నారు జగన్. రాష్ట్ర ఆదాయం కూడా భారీగా పడిపోయిందని గుర్తు చేశారు. అప్పులు చేసి ప్రజలకు మేలు చేసి, రాష్ట్ర ఆదాయం పెంచాల్సిన వ్యక్తి తన జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. కరోనా హయాంలో కూడా సంక్షేమానికి లోటు లేకుండా చూశామని ఆదాయం పడిపోకుండా చేశామన్నారు. తమ ఐదేళ్ల పాలనలో 3,32,671 లక్షల కోట్లు అప్పు చేస్తే ఏడాదిలోనే చంద్రబాబు 1,37,546 లక్షల కోట్లు అప్పులు చేశారని గుర్తు చేశారు.చంద్రబాబుకు విజయసాయి లొంగిపోయాడులిక్కర్ స్కామ్‌పై మాట్లాడిన వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు నాయుడే స్కామ్ చేసి ఇప్పుడు తమపై బురదజల్లుతున్నారని ఆరోపించారు. వ్యవస్థలను మేనేజ్ చేసి ప్రశ్నించే వారిని జైల్లో పెడుతున్నారని విమర్శించారు. అందులో భాగంగానే లిక్కర్ స్కామ్ తెరపైకి తీసుకొచ్చారని అన్నారు. ఉన్న సమస్యల నుంచి, సూపర్ సిక్స్ హామీల నుంచి దృష్టి మరల్చేందుకే ఈ పన్నాగమని అన్నారు. వైసీపీ పాలనలో లిక్కర్ అమ్మకాలు తగ్గించామని అన్నారు జగన్. అమ్మకాలు తగ్గిస్తే లంచాలు ఇస్తారా లేకుంటే అమ్మకాలు పెంచితే లంచాలు ఇస్తారా అని ప్రశ్నించారు. కానీ చంద్రబాబు 2014 నుంచి 2019 వరకు చేసిందే అసలైన స్కామ్ అన్నారు. అందుకే అప్పట్లోనే కేసు నమోదు అయిందన్నారు. ఇప్పుడు ఆ కేసులో చంద్రాబబు బెయిల్‌పై ఉన్నారని గుర్తు చేశారు. తనపై ఉన్న కేసు లాంటిదే ఇప్పుడు తమపై కేసులు పెడుతున్నారని అన్నారు. దాన్ని బలహీనపరిచేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి స్కామ్ జరగపోయినా జరిగినట్టు మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 33 శాతం దుకాణాలు తగ్గించామని గుర్తు చేశారు జగన్. అమ్మకాలు కూడా భారీగా పడిపోయాయని తెలిపారు. తమ హయాంలో ఒక్క మద్యం కంపెనీకి లైసెన్స్ ఇవ్వలేదని వివరించారు. ట్యాక్స్‌లు కూడా పెంచినట్టు పేర్కొన్నారు. ఇలాంటివి చేస్తే ఎవరైనా లంచాలు ఇస్తారా అని ప్రశ్నించారు. ఇక్కడ కంపెనీలకు లాభాలు తగ్గించడమే కాకుండా ప్రజలకు మేలు చేశామని అన్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలు పెట్టి క్యూఆర్ కోడ్ విధానాం అమలు చేసి ఎలాంటి అక్రమాలు జరగకుండా అమ్మకాలు చేశామన్నారు. అసలు లిక్కర్ స్కామ్ చంద్రబాబు హయాంలోనే జరిగిందని అన్నారు జగన్ ఆరోపించారు

## ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

### నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు



కర్నూలు, మే 22 (శ్రీచక్ర): ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దని నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు సిబ్బందికి సూచించారు. గురువారం ఆయన నగరపాలక కార్యాలయంలోని ప్రజా ఫిర్యాదుల స్వీకరణ విభాగాన్ని అకస్మిక తనిఖీ చేశారు. సంబంధిత విభాగ అధికారి అందుబాటులో లేకపోవడం, దస్త్రాలు సక్రమంగా లేకపోవడంపై మేనేజర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. నగరంలో నగరపాలకకు సంబంధించి ఎన్నో సమస్యలు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ విభాగానికి వస్తాయని, కాబట్టి ఇక్కడ పనిచేసే సిబ్బంది ఏమాత్రం అజాగ్రత్తగా ఉండరాదన్నారు. వచ్చిన విన్నపాలను తక్షణమే సంబంధిత అధికారులకు పంపించి, ఎప్పటికప్పుడు సమస్య పరిష్కార స్థితిని కనుగొని ఫిర్యాదుదారుడికి తెలియజేయాలని సూచించారు. పని వేళల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాల్సిందేనని, దస్త్రాలను సక్రమంగా నిర్వహించాలని మేనేజర్ ఆదేశించారు. నగర ప్రజలు తమ కాలనీల్లో చిన్నపాటి సమస్యల పరిష్కారం కోసం హెల్ప్‌లైన్ నెంబర్ 7422992299 కి కాల్ లేదా వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, అలాగే పురమిత్ర యాప్‌లో సైతం ప్రజలు తమ సమస్యలను తెలుపవచ్చని మేనేజర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సరస్వతి, నాగమణి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ హనుమాన్ జయంతి



మంత్రాలయం,వే 22(శ్రీచక్ర) :నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. అంతకుముందు పాత ఊరులో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిమంగళహారతి ఇచ్చారు. అనంతరం అక్కడ నుంచి కొండాపురం ఆంజనేయ స్వామి ఆలయ వరకు డోళ్ళు సన్నాయి మేళాల మధ్య మహిళల కలశాలతో ఊరేగింపుగా వెళ్లి అర్చకులు శ్రీ ఆంజనేయ స్వామికి విశేష పంచామృతాభి అభిషేకం, ఆకుపూజ తదితర ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి ప్రతిమను పల్లకిలో అధిష్ఠించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వచ్చిన భక్తులకు, గ్రామ ప్రజలు ఆంజనేయ స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఊరేగింపు లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంత్రాలయం ఎస్ఐ శివాంజల్ అధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎస్ఐ కు శాలువాకప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు హండే హనుమంతు, హండే గోపాల్, హండే శాంతయ్య , భీమేష్ , సర్పంచ్ భీమయ్య ,బొంబాయి శివ, బి రాఘవులు , గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజుకు చేరుకున్న సిపిఐ రిలే దీక్షలు

ధర్మవరం మే 22 ధర్మవరం పట్టణంలో తాసిల్దార్ కార్యాలయం దగ్గర ఏఐటీయూసీ, కార్మిక సంఘం, మరియు ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమం లో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, ఏఐటీయూసీ నాయకులు ఎర్రం శెట్టి రమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ మాట్లాడుతూ పట్టణంలోని 650-2 సర్వే నెంబర్ లో అనర్హులను తొలగించి, అర్హులైన ప్లంబర్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికులకు న్యాయం జరిగేంత వరకు ఈ పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు. 650-2 సర్వే నెంబర్ లో ఆర్డీవో కార్మికుల సమస్యల పైన విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప, ఎటువంటి విచారణ చేపట్టకుండా కార్మికులను మభ్యపెట్టి ,వారి పొట్ట కొట్టే విధంగా అవలంబిస్తున్నారు అని మండిపడ్డారు.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి అనర్హులైన వారి దొంగ పట్టాలను రద్దుచేసి, అర్హులైన కార్మికుల ఎవరైతే ఉన్నారో వారికి వెంటనే ఇళ్ల పట్టాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. జరగకపోతే రెవెన్యూ అధికారులు ను రోడ్డు మీదకు తీసుకొచ్చే విధంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటీయూసీ నాయకులు ఎర్రంశెట్టి రమణ, ప్లంబర్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం అధ్యక్షులు జిల్లా గౌరవ అధ్యక్షులుగుర్రం వెంకటస్వామి,తాజుద్దీన్,రామకృష్ణ, రామసుబ్బయ్య, సురేంద్ర, నాగేంద్ర,చిన్న,జనార్దన్, ఆదినారాయణ, శ్రీనివాసులు,మహిళా సమైక్య నాయకురాలు, లలితమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యోగాంధ్ర క్యాంపెయిన్ విజయవంతంగా నిర్వహించాలి

### ప్రతి రోజు యోగా కు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష



కర్నూలు, మే 22 (శ్రీచక్ర): 22 నుండి జూన్ 21 వ తేది వరకు జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుండి యోగాంధ్ర క్యాంపెయిన్ అంశం పై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 22 నుండి జూన్ 21 వ తేది వరకు యోగాంధ్ర కార్యక్రమం పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేలా ప్రతి రోజు యోగా కి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు.. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 22 వరకు ప్రతి రోజు ఒక జిల్లాలో ఒక థీమ్ తో స్టేట్ ఈవెంట్ యోగా సెషన్ ను నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు.. అందులో భాగంగా జూన్ 17 వ తేదీన కర్నూలు జిల్లాలో 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అదే విధంగా జూన్ 8వ తేదీన కర్నూలు, ఆదోని, పత్తికొండ డివిజన్ లలోని 3 ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లతో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.. అదే విధంగా పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగా కొండారెడ్డి బురుజు దగ్గర, ఓర్వకల్లు రాక్ గార్డెన్, నగర్ వనం, మంత్రాలయం లలో మే 30, జూన్ 5, జూన్ 12, జూన్ 18వ తేదీలలో ప్రత్యేక యోగా కార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు ఆర్డీఓ ను, డిఎఫ్ఓ ను, ఓర్వకల్లు ఎంపిడిఓ లను ఆదేశించారు..దాదాపు 1000 మందితో ఈ కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉందని, అందు కోసం సంబంధిత మండలాల ఎంపిడిఓ లతో కో ఆర్డినేట్ చేసుకొని కార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో మే 26 నుండి మే 30 వ తేది వరకు ప్రతి గ్రామంలో వివిధ రకాల యోగా పోటీలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.. పోటీల్లో ప్రజలు పాల్గొనేలా చూడాలన్నారు.. జూన్ 2వ తేదీ నుండి 7 వ తేదీ వరకు మండల స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు.. జూన్ 9వ తేదీ నుండి 14 వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు డీఈఓ, డిఎస్డివో లు నిర్వహిస్తారన్నారు.. ఇక్కడ ప్రతిభ కనబరిచిన ఉత్తమ జట్లు రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్తాయన్నారు..జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ప్రతి కేటగిరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను ఇవ్వడంజరుగుతుందన్నారు..యోగాకిసంబంధించిన రిజిస్ట్రేషన్లు ముమ్మరంగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అన్నారు..స్వయం సహాయక సంఘాలు , విద్యార్థులు, ఉద్యోగులు, యువకులు, రైతులు అందరూ రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలన్నారు.. రిజిస్ట్రేషన్ అయిన వారందరూ జూన్ 21 వ తేదీన యోగాలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ట్రైనింగ్ లో భాగంగా ప్రతి గ్రామానికి ఒక ట్రైనర్ ఉండాలన్నారు. 500 వరకు గ్రామాలు ఉన్నాయని 500 మంది ట్రైనర్ లను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మే 24, 25 తేదీలలో మాస్టర్ ట్రైనర్లకి జిల్లాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.. మే 27 నుండి 31 వరకు మండల స్థాయిలో ట్రైనర్లకు శిక్షణ మే జరుగుతుందన్నారు.. గ్రామ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు జూన్ 3 వ తేది నుండి 18 వ తేది 3 ఫేజ్ లలో జరుగుతాయన్నారు.. శిక్షణ కార్యక్రమాలను డిఈవో, డిఎస్డివోలు నిర్వహిస్తారన్నారు... మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను ఎంపిడిఓ, మండల టీం లు నిర్వహిస్తారన్నారు... గ్రామ స్థాయిలో విలేజ్ టీం లు నిర్వహిస్తారన్నారు.. జూన్ 21వ తేది జాతీయ యోగ దినోత్సవం లో ప్రజలు ఎక్కువ మంది పాల్గొనే అవకాశం ఉన్నందున అందుకు అనువైన వేదికను గుర్తించాలన్నారు.కర్నూలు నగరం లో ప్రతి రోజూ యోగా నిర్వహించేందుకు ఒక రోడ్డు ను గుర్తించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ నెల రోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్ ను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేలా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీవో సందీప్, పత్తికొండ మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు..

## కార్యసాధకుడికి హనుమంతుడే ఆదర్శం

### అత్యంత వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు





కర్నూలు, వే 22(శ్రీచక్ర): కార్యసాధకుడికి హనుమంతుడే ఆదర్శమని, ప్రత్యేకించి యువత ఆశించిన లక్ష్యాన్ని చేరుకోవాలంటే హనుమంతుని పట్టుదల పరాక్రమం అలవరచుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. హనుమజ్జయంతిని పురస్కరించుకుని ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఏడు కేంద్రాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఓర్వకల్లులోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, గోనెగండ్ల లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం, హోలగుంద లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, మద్దికేర మండలం, బురుజుల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, నందికొట్కూరులోని శ్రీ రామాలయం, జూపాడుబంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, మిడుతూరు మండలం, కలమందలపాడు గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు హనుమజ్జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం ఆంజనేయ స్వామికి అభిషేకం, సింధూరాభిషేకం, ఆకుపూజ, విశేషాలంకరణలు, సామూహిక హనుమాన్ ఛాలీసా పారాయణం, భజనలు, తదనంతరం వక్తలచే హనుమజ్జయంతి విశిష్టతపై ధార్మిక ప్రవచనాలు వినిపించారు.

## జిల్లాలో మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు రూపొందించండి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, మే 22 (శ్రీచక్ర): జిల్లాలో ఉన్న చిన్ననీటిపారుదల చెరువులకు సంబంధించి మరమ్మత్తులు, తదితర పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వాటర్ బాడీస్ కు సంబంధించిన రిపేర్, రెనొనోవేషన్, రెస్టోరేషన్ (ఆర్ ఆర్ ఆర్) స్కీం జిల్లా స్థాయి ఇంప్లిమెంటేషన్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్ఆర్ఆర్ స్కీం కింద చిన్న నీటి పారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు.. ఆర్ఆర్ఆర్ స్కీం ద్వారా కేంద్రం నుండి 60 శాతం, రాష్ట్రం నుండి 40 శాతం నిధులతో ఈ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.. ఇందుకు సంబంధించి జిల్లాలో ఉన్న చిన్న నీటి పారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు తగిన అంచనాలను రూపొందించాలని కలెక్టర్ జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జలవనరుల శాఖ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి, ఎమ్ఐ వర్క్స్ డివిజన్ ఈఈ శ్రీనివాసులు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మఠంలో కర్నాటక శాసనసభ సభ్యులు హెచ్ డి రేవణ్ణ



మంత్రాలయం, మే22, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో గురువారం కర్నాటక శాసనసభ సభ్యులు హెచ్ డి రేవణ్ణ వచ్చారు. వారికి మఠం అధికారులు సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు శేషవస్త్రం ఫల మంత్రాక్షితలు, జ్ఞాపికను ఇచ్చి ఆశీర్వదించారు.

## పారిశుద్ధ్య కార్యక్రమంస్వచ్ఛ ఆంధ్ర సేవా కార్యక్రమం




శ్రీశైలంభాగంగా క్షేత్ర పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది.ప్రతీ గురువారము క్షేత్రపరిధిలో ఈ విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది.ఈ రోజు జరిగిన స్వచ్ఛాంధ్ర సేవాకార్యక్రమములో క్షేత్రంలోని పలు ప్రదేశాలలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు చేయడం జరిగింది.క్షేత్రంలోని పలు ప్రధాన రహదారులు, ఆరుబయలు ప్రదేశాలు మొదలైనచోట్ల ఈ పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది.కాగా పారిశుద్ధ్య నిర్వహణకుగాను క్షేత్రాన్ని 6 జోన్లుగా, 11 సెక్టార్లుగా, 66 ప్రదేశాలుగా విభజించడం జరిగింది. పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతీ జోనుకు కూడా దేవస్థానం యూనిట్ అధికారులను, పర్యవేక్షకు లను ప్రత్యేక అధికారులుగా నియవి ంచడం జరిగింది. అదేవిధంగా ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. దాదాపు అన్ని విభాగాల సిబ్బంది కూడా ఈ ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది.ఈ రోజు జరిగిన పారిశుద్ధ్య కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

## కరోనా వైరస్ వల్ల ప్రజలు భయపడవద్దు:ప్రజా పరిరక్షణ సమితి

కర్నూలు,:- కరోనా వైరస్ వ్యాప్తి చెందుతున్నదాని కేంద్ర ఆరోగ్యశాఖ అప్రమత్తం అయినది అని సోషల్ మీడియాలో వైరల్ అవుతు న్నట్లు చూస్తున్నాం. ప్రజలు భయపడ వద్దు, రోగ నిరోధక శక్తీ పెంచుకొని, వేడినీరు,అల్లంటీ, తాగితే ఎలాంటి జబ్బు లు రావు. ఆయుర్వేదం చెబుతోంది. ఆయుర్వేదం మందులు వాడ టం వల్ల ఎలాంటి జబ్బులు రావు అని గతంలో మంచి సమాచారం చెప్పారు. ప్రజలకు మనోధైర్యం కలిగి ఉండాలని, భయం పారద్రోలి, ప్రజలను జాగ్రత్త సూచనలు అందించాలని ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షుడు కె బలరాం గారు కోరారు. మనిషికి భయం పారద్రోలి ప్రజలను జాగ్రత్త సూచనలు అందించాలని ప్రజా పరిరక్షణ సమితి నేతలు తెలిపారు. శరీరానికి అనుకూలంగా ధ్యానం, చేస్తూ, రోగ నిరోధక శక్తీ పెంచుకొని వేడినీరు అల్లంటీ తాగడం తీసుకుని ప్రజలు భయపడవద్దు అని అన్నారు.

## అన్యాయాన్ని ప్రశ్నించినందుకు టీడీపీ కార్యకర్తపై వైస్సార్సీపీ కార్యకర్తతో దాడి చేయించిన అధికారిణి..?



కాకినాడ జిల్లా , అన్నవరం మే 22 (శ్రీచక్ర): టీడీపీ కార్యకర్త సిరపరపు. కృష్ణపై అన్నవరం పంచాయతీ వార్డు మెంబర్, వైస్సార్సీపీ కార్యకర్త సిరికి.రాము హత్యాయత్నం చేసాడు .పనికి ఆహారపథకం లో విధులు నిర్వహించే ( వైస్సార్ పార్టీ కి చెందిన అధికారిణి గా ముద్రపడ్డ ) ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి వద్ద మ్యాపింగ్ పనులు కృష్ణ నిర్వహిస్తున్నాడు. ప్రతి రోజులాగే గురువారం కూడా ఉపాధి హామీ పనులు జరిగే చోట కి కృష్ణ వెళ్ళాడు. ప్రతీ రోజు ఒక కూలీ కి ఒక మీటరు వెడల్పు వరకు మట్టి తవ్వే పనులు కేటాయిస్తారు. అయితే 9 మందికి 9 మీటర్లు వరకు మాత్రమే పని చేయాలి.. కానీ వీరితో అంతకంటే ఎక్కువ మీటర్లు ఎందుకు పనిచేయిస్తున్నారని ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవిని మ్యాపింగ్ విధులు నిర్వహించే కృష్ణ ప్రశ్నించాడు. ఉపాధి పనులకు రాని వారికి మస్తర్లు ( అటెండెన్స్ ) వేసేందుకు ఇలాంటి పనులు చేస్తున్నావు. గత ప్రభుత్వంలో కూడా ఇదేవిధంగా నువ్వు చాలా మంది ఉపాధి పనులకు రాకపోయిన వారికి, ( డెత్ ఐన వారి పేర్లు కూడా ? ) మస్తరు పుస్తకం లో పేర్లు నమోదు చేసి లక్షలాది రూపాయలు అవినీతి కి పాల్పడ్డావు . ఈ విషయం పై నీ మీద ఉన్నత అధికారులకు పిర్యాదు చేస్తానని చెప్పాడు. ఇంతలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి తన అనుయాయుడు ఐన అన్నవరం పంచాయితీ వార్డు మెంబర్ సిరికి. రాము కి విషయాన్ని ఫోన్ లో తెలిపి దాడి చేయమని కోరిందని బాధితుడు కృష్ణ తెలిపాడు. విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన కృష్ణ తలపై వైసీపీ కార్యకర్త, వార్డ్ మెంబెర్ సిరికి. రాము దాడి చేసాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన కృష్ణను హుటాహుటిన తుని ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. బాధితుడు కృష్ణ వైసీపీ కార్యకర్త సిరికి.రాము, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి పై అన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని అన్నవరం పోలీసులు తెలిపారు.

## బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ రాజు





రామచంద్రపురం, మే 22(శ్రీచక్ర)రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ గా కె.వి.ఆర్.ఆర్ రాజు బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు ఆయన అమలాపురం పురపాలక సంఘం నుండి బదలీ అయిన ఆయన గురువారం సాయంత్రం రామచంద్రాపురం పురపాలక సంఘం నందు మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించియున్నారు. దీంతో ఆయనకు మున్సిపల్ అధికారులు ,సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి శాలువా కప్పి సత్కరించారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన నాయుడు గత నెలలో విశాఖపట్నం బదిలీన సంగతి పాఠకులకు విదితమే.

## కళాకారు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లను సర్పంచ్ సతీష్ రావు



రామచంద్రపురం, మే 22(శ్రీచక్ర)నాటక కళాపరిషత్తుకు చెందిన సమస్యలను సంబంధిత శాఖ మంత్రి దృష్టికి పలువురు కళాకారులతో కలిసి ఆసిన్ మీద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు తీసుకువెళ్లారు. ఈ మేరకు గురువారం ఆయనకళాకారుల పెన్షన్, కళాకారుల కళా ప్రదర్శనలు, పరిషత్ నిర్వహణలో ప్రభుత్వ ఆర్థిక సహకారం వంటి పలు అంశములపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక,సినిమాటోగ్రాఫి మంత్రి కందుల దుర్గేశ్ ని ద్రాక్షారామ నాటకకళా పరిషత్ అద్యక్షులు, హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,కార్యదర్శి వై. సరోజ,కోశాధికారి వేమవరపు రాంబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక సమాజాల అధ్యక్షులు బుద్దాల రామారావు తదితరులు మూలారెడ్డి కళాపరిషత్ రామవరం విచ్చేసిన ఆయనను కలిసి విన్నవించారు.దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని సతీష్ రావు పేర్కొన్నారు. మూలారెడ్డి కళాపరిషత్ లో మహా టీవీ ఛానల్ అధినేత వంశీ జరిగిన సన్మాన కార్యక్రమంలో పరిషత్ అద్యక్షులు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తో కలిసి ఆయనను సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు సత్కరించారు.



## గ్రామ రెవెన్యూ అధికారులు ఏకగ్రీవ తీర్మానం



కోట మే 22 (శ్రీచక్ర): గ్రామ రెవెన్యూ అధికారులందరూ జీవో ఎంఎస్ నెంబర్ 4 క్లస్టర్ విధానంలో వీఆర్వోల తేడాలను బలాలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల రాష్ట్రం జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఏ నిర్ణయం తీసుకున్న దాన్ని మేమంతా అంగీకరిస్తున్నామని ఈ తీర్మానాన్ని మేమంతా ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని గురువారం కోట తాసిల్దార్ కేజే జై జై రావుకు రెవెన్యూ అధికారులు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం గ్రామ రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ కోట గ్రామ రెవెన్యూ అధికారులుగా పనిచేయుచున్నామని, ప్రస్తుతం సచివాలయం రేషాలైజేషన్ ప్రక్రియ ఇచ్చిన జీవో ఎంఎస్ నంబర్ 4 వలన మా యొక్క క్యాడర్ను మా యొక్క ప్రమోషన్ ఛానల్ ను, మిగిలిన సిబ్బందిని విఆర్వోలుగా నియమించుట, మిగులు సిబ్బంది కాకుండా ఉన్న వీఆర్వోను విపరీతమైన పని వర్కర్ కి గురి అయ్యే అవకాశం ఉంటుందని గుర్తించి మా రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రేషలైజేషన్ క్లస్టర్ విధానంలో జరుగుతున్న లోపాలను గ్రహించి ఎన్నో పర్యాయాలు ప్రభుత్వ పెద్దలు, రాష్ట్ర ఉన్నతాధికారులకు విన్నవించుకోవడం జరిగిందన్నారు.కానీ ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబర్ 4 విడుదల చేయడంతో బాధకు గురవుతున్నామని గుర్తు చేశారు.కావునా రాష్ట్ర, జిల్లాలో సంఘం ఏ విధమైన ఆదేశాలు ఇచ్చినా, వారు ఏ రకమైన కార్యక్రమాలు చేయమని ఆదేశాలు జారీ చేసిన మేమందరం ఒకే తాటిపై ఉండి పాటించగలమని ఏకగ్రీవంగా ఆమోదం తెలుపుతూ గ్రామ రెవిన్యూ అధికారులు అందరూ తీర్మానం చేసి వినతిపత్రంను తహసీల్దార్ కే. జే జే రావు కు అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డీటీ గ్రామ రెవిన్యూ అధికారులు వెంకట రమణయ్య, శ్రీనివాసులు, కృష్ణయ్య,ఏడుకొండలు,సుబ్రహ్మణ్యం, చిరంజీవి లు పాల్గొన్నారు.

## మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధి కావలి

### టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి



మంత్రాలయం, మే22, (శ్రీచక్ర) :వెనకబడిన మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధి చేయాలని, మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి జిల్లా మహానాడులో తీర్మానాలను ప్రస్తావించారు. గురువారం కర్నూలు జిల్లాలో జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి అధ్యక్షతన కమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగిన జిల్లాస్థాయి మహానాడు సభకు మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ శ్రీ ఎన్. రాఘవేంద్ర రెడ్డి తో పాటు జిల్లా ఎంపీ బస్తిపాటి నాగరాజు,ఎమ్మెల్యేలు,ఇంచార్జ్ లు,కార్పొరేషన్ చైర్మన్లు,డైరెక్టర్లు పాల్గొన్నారు. ముందుగా టిడిపి పార్టీ జెండా ఎగరవేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం జిల్లా స్థాయి మహానాడు సభలో ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, గురు రాఘవేంద్రా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లో దొంగలించబడిన మోటారలను ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్డీఎస్ రైట్ కెనాల్ ని ప్రారంభించాలి. మధ్యలో ఆగిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్కు నిధులు కేటాయించి త్వరగా పనులు పూర్తి చేయాలి. ఎమ్మిగనూరు నుండి మాలపల్లి, పెద్దకడుబూర్ నుండి ఆదోని బైపాస్, కోసిగి నుండి ఉరుకుంద వరకు పూర్తిగా దెబ్బతిన్న ఆర్ అండ్ బి రోడ్లను మరమ్మతులు చేపట్టాలన్నారు. అలాగే పులికనుమా ప్రాజెక్టు ద్వారా మంత్రాలయం నియోజకవర్గం లో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే విధంగా వాటర్ గ్రిడ్ ను ఏర్పాటు చేయాల. గురు రాఘవేంద్ర ప్రాజెక్టులో.. బసులదొడ్డి స్టేజ్ -1 పంప్ హౌస్, సుంకేశ్వరి స్టేజ్-2 పంప్ హౌస్, రాంపురం స్టేజ్ -1 పంప్ హౌస్, బెలగల్ స్టేజ్-2 పంప్ హౌస్, ముగలదొడ్డి స్టేజ్ -1పంప్ హౌస్, దుద్ధి స్టేజ్ -2 పంపహౌస్ లను రిపేర్ చేయించాలని తెలిపారు. ×మంత్రాలయం నియోజకవర్గం లో వలసలు తగ్గించడానికి.. × లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించాలి. హార్టికల్చర్ పై అవగాహన పెంచాలి.ఎంఎస్ ఎంఈ ల ( మైక్రో స్మాల్ అండ్ మీడియా ఎంటర్ప్రైజెస్)పై ప్రోత్సాహం కల్పించాలి.స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయాలి.వ్యవసాయ ఆధారిత చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేయాలి.ఇపిఓ( ఫార్మర్ ప్రొడ్యూకర్స్ ఆర్గనైజేషన్)ను ఏర్పాటు చేయాలి.వీటన్నిటి తో పాటు అక్షరాస్యతను పెంచడానికి మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్లో ఏర్పాటు చేయాలి.వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి. నియోజకవర్గంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లను ఏర్పాటుచేయాలి.స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కోసం వాల్మీకి విద్య భవన ఏర్పాటు చేయాలి. అంటూ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి జిల్లా స్థాయి మహానాడులో తీర్మానాలను ప్రస్తావించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గం ముఖ్య నాయకులు ముత్తు రెడ్డి గారు,పల్లెపాడు రామిరెడ్డి గారు,టీబీఎల్ ఎల్ సీ చైర్మన్ టిప్పు సుల్తాన్ ,చూడి సురేష్ నాయుడు ,తోవి రామకృష్ణ , నాడిగేనేని అయ్యన్న , అడివప్ప గౌడ్ , వెంకటపతి రాజు ,చావిడి వెంకటేష్ , ఆర్ .లక్ష్మయ్య , అరివిలి వీరేష్, మాలపల్లి లక్ష్మన్న, మరియు మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాక్ ఆర్మీ చీఫ్ మునీర్‌పై జైశంకర్ సంచలన ఆరోపణలు




న్యూఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జై శంకర్ (తాజాగా స్పందించారు. ఈ దాడి కశ్మీర్‌లో పర్యాటకాన్ని దెబ్బతీసే, మతపరమైన విభేదాలను రెచ్చగొట్టే లక్ష్యంతో జరిగిన 'అనాగరిక' చర్యగా అభివర్ణించారు. డెన్మార్క్, నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రి.. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. పాకిస్థాన్, ఆ దేశ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ పై సంచలన ఆరోపణలు చేశారు. మునీర్ తీవ్రమైన మతపరమైన దృక్పథంతో నడిచే వ్యక్తి అని విమర్శించారు.'పహల్గాంలో జరిగిన దాడిలో లష్కరే ఉగ్రవాదులు మతం నిర్ధరించుకున్న తర్వాత కుటుంబ సభ్యుల ముందే 26 మందిని దారుణంగా హత్య చేశారు. మతపరమైన విభేదాలు సృష్టించడానికి మతం అనే అంశాన్ని ఉద్దేశపూర్వకంగా ముందుకుతెచ్చారు. కశ్మీర్ ఆర్థిక వ్యవస్థకు ప్రధానమైన పర్యాటక రంగాన్ని దెబ్బతీసే లక్ష్యంతోనే ఈ దాడి జరిగింది' అని అన్నారు.మరోవైపు పాక్ సైన్యాధ్యక్షుడు జనరల్ ఆసిమ్ మునీర్‌కి ఫీల్డ్ మార్షల్‌గా పాక్ ప్రభుత్వం పదోన్నతి కల్పించిన విషయం తెలిసిందే. ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. భారత్‌తో పోరులో పాక్ బలగాలను ముందుండి నడిపించినందుకే ఆయన ప్రమోషన్ ఇచ్చినట్టు స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి.ఫీల్డ్ మార్షల్ అన్నది పాక్‌లో అత్యున్నత మిలిటరీ ర్యాంకు. పాక్‌లో ఈ హోదా పొందిన రెండో వ్యక్తి మునీరే కావడం విశేషం. ఇంతకుముందు 1959లో జనరల్ ఆయుబ్ ఖాన్‌కు ఫీల్డ్ మార్షల్ హోదా కట్టబెట్టారు. 2022 నవంబర్‌లో ఆర్మీ చీఫ్‌గా మునీర్ బాధ్యతలు చేపట్టారు. మునీర్‌కు ఆ దేశ సుప్రీంకోర్టు ఇటీవలే మరిన్ని అధికారాలు కల్పించింది. మిలిటరీ కోర్టుల్లో పౌరులను విచారించేందుకు అనుమతించింది. తాజాగా ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి లభించడంతో మునీర్ ప్రాబల్యం మరింత పెరుగుతుందని భావిస్తున్నారు.

## గ్రామ పాలన అధికారుల పరీక్షను పగడ్బందీగా నిర్వహించేందుకుఏర్పాట్లు

సిద్దిపేట మే 22, )గ్రామ పాలన అధికారుల పరీక్షను పగడ్బందీగా నిర్వహించేందుకుఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మానుచౌదరి అధికారులను ఆదేశించారుగురువారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ గ్రామ పాలన అధికారుల పరీక్ష నిర్వహణ కమిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ ఆదివారం నాడు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రామ పాలన అధికారుల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మొత్తం 142 మంది అభ్యర్థుల పరీక్ష రాయనున్నారని ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర వసతుల కల్పనతో పాటు పరీక్ష రోజు విద్యుత్ కు అంతరాయం కలవకుండా చూడాలని, సమయానికి అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా బస్సులను నడపాలని, వైద్య శిబిరం ఏర్పాటు చేసి అత్యవసర మందులను మరియు ఓఆర్ఎస్ ద్రావణంను అందుబాటులో ఉంచాలని, గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్ష నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే పరీక్ష రాసే అభ్యర్థులను ఉదయం 9:30 నుండి 10 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు కాబట్టి ముందస్తు గా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని అభ్యర్థులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, ఎసిపి రవీందర్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, అసోసియేట్ ప్రొఫెసర్ అయోధ్య రెడ్డి, విద్యుత్ శాఖ డీఈ శ్రీనాథ్, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీ బోధనేతర ఉద్యోగులకు ఈఎస్ఐ అమలు



మహబూబ్‌నగర్ : పాలమూరు యూనివర్సిటీలో విధులు నిర్వహిస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగులకు ఈఎస్ఐ అమలు చేస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ జి ఎన్ శ్రీనివాస్ తెలిపారు . గురువారం వర్సిటీ పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బోధనేధర సిబ్బందికి ఈఎస్ఐ అమలు ఆర్డర్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులందరీ శ్రేయస్సు కోరి ఈఎస్ఐ అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈఎస్ఐ అమలుతో వర్సిటీ సిబ్బంది రాష్ట్రంలోని 17 కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు. బోధనేతర సిబ్బంది వేతన పెంపు సమస్యను సైతం త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తీర్మానంతో శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రిజిస్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ సిబ్బంది ఆరోగ్యమే తమకు ముఖ్యమని అన్నారు. అందులో భాగంగానే ఈఎస్ఐ అమలు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.బోధనేతర సిబ్బందికి ఈఎస్ఐ అమలుపరచడంతో పాలమూరు యూనివర్సిటీ బోధ నేతర ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జే ఆర్ రామ్మోహన్ ఆధ్వర్యంలో ఉద్యోగ యూనియన్ నాయకులు, వర్సిటీ ఉపకులపతి జీఎన్ శ్రీనివాస్, రిజిస్టర్ రమేష్ బాబును పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ జి మాట్లాడుతూ ఈఎస్ఐ అమలకు ఎన్నో ఏళ్లుగా వినతి పత్రాలు అందజేస్తూ ఆందోళనలు చేపట్టామని తెలిపారు .హెల్త్ కార్డు తీసుకోవాలన్న ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రీమియం కట్టలేని పరిస్థితుల్లో నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ఉన్నారని వారందరికీ ఈఎస్ఐ అమలుపరచడం సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు పర్వతాలు, రాగిణి, కోశాధికారి రాజేందర్, కార్యవర్గ సభ్యులు సురేష్, శ్రీనివాసులు, వెంకటేష్, శ్రీనివాస్, రామకృష్ణ, యూసుఫ్, సత్యమూర్తి , రఘునందన్, రాము, శృతి ,తారకేశ్వరి, శంకర్, రవి, కిరణ్, బాలకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## 'మూడు నెలల రేషన్'కు గడువు కోరిన రాష్ట్రం

హైదరాబాద్, మే 22 (: వర్షాకాలానికి ముందే మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యం నిల్వలను పెట్టుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. ఇప్పటికిప్పుడు సమకూర్చలేమని, మరో నెల రోజుల గడువు కావాలని కేంద్రానికి లేఖ రాసింది. అంటే మే నెలాఖరుకు కాకుండా, జూన్ ఆఖరుకు సమకూరుస్తామని లేఖలో పేర్కొంది. జూన్ నుంచి వానాకాలం మొదలవుతుందని, వరదలు, వాగులు, వంకలు పొంగటం వంటి సమస్యలు ఎదురైతే... పేద ప్రజలకు ఆహారధాన్యాలు చేరవేయడం ఇబ్బందిగా మారుతుందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. జూన్, జూలై, ఆగస్టు నెలల బియ్యం కోటాను జూన్‌లోనే అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. దీని ప్రకారం రాష్ట్రం సుమారు 5లక్షల టన్నుల బియ్యం సమకూర్చాల్సి ఉంటుంది. రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన నేపథ్యంలో ఇప్పటికిప్పుడు మూడు నెలల కోటాను సర్దుబాటు చేయటం కష్టమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. కేంద్రానికి రాసిన లేఖలో రాష్ట్రంలోని పరిస్థితులను వివరించి, జూన్ ఆఖరు వరకు గడువు ఇవ్వాలని కోరింది. ఈ మేరకు జూన్‌లో ఒక నెల కోటా, జూలైలో రెండు నెలల కోటాను సరఫరా చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.



# మాస్టర్ మైండ్ ను ఎలా పట్టుకున్నారంటే

శ్రీకాకుళం, మే 22, మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు చత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో మరణించారు. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎక్స్ ఖాతాలో ధృవీకరించారు. దీంతో మావోయిస్టులకు భారీగా ఎదురు దెబ్బ తగిలిన్లయింది. గత కొన్ని నెలలుగా మావోయిస్టుల ఏరివేత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. భద్రతాదళాలతో పాటు స్థానిక పోలీసులు సంయుక్తంగా కలిసి నిర్వహించిన అనేక ఎన్ కౌంటర్లలో గత మూడు నెలల్లోనే మూడు వందల మంది వరకూ మావోయిస్టులు హతమయ్యారు. అగ్రనేతలు అందరూ వరసగా మృతి చెందడంతో మావోయిస్టులు పరిస్థితి అగమ్యగోచరంగా తయారయింది. 2026 నాటికి మావోయిస్టులను సమూలంగా ఏరివేస్తామన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు నిజమవుతున్నాయి. అందులో భాగంగానే ఛత్తీస్ గఢ్ ప్రాంతంలో మకాం వేసిన మావోయిస్టులపై గత కొన్ని నెలలుగా భద్రతాదళాలు విరుచుకుపడుతున్నాయి. మావోయిస్టులకు అన్ని రకాలుగా సాయం చేస్తున్న గిరిజనులను మచ్చిక చేసుకుని వారి ఆనుపానులను పసిగట్టి ఆ ప్రాంతంలోకి వెళ్లి మరీ ఎన్ కౌంటర్ చేసేస్తున్నారు. డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా కూడా మావోయిస్టులను ఏరివేస్తున్నారు. గత మూడు నెలల్లో మావోయిస్టులు ఇంత పెద్ద సంఖ్యలో చనిపోవడం అంటే పక్కా ప్లాన్ తో ప్రభుత్వం ముందుగానే సమాచారం అందుకుని అదను చూసి మాటు వేసి వారిపై దాడులకు దిగడంతో మావోయిస్టుల ఎటూ తప్పించుకోలేకపోతున్నారు. వేసవి కాలం కావడంతో నీటి సమస్య, వ్యాధుల సమస్యతో పట్టణ ప్రాంతాలకు, సమీపంలోని గిరిజన ప్రాంతాలకు వచ్చే అవకాశముందని భావించిన భద్రతాదళాలు సమస్త సమాచారాన్ని సేకరించి వారిని అంతం చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో భద్రతాదళాలు ఈ ఆపరేషన్ కొనసాగిస్తూ మావోయిస్టులను ఏరిపారేస్తున్నారు.మావోయిస్టుల్లో మాస్టర్ మైండ్ గా పేరున్న నంబాల కేశవరావు కూడా ఈ ఎన్ కౌంటర్ లో మరణించడంతో మావోయిస్టులు

## సిక్కోలు నుంచి జాతీయ స్థాయి వరకు

దాదాపు అంతమయిందన్న అభిప్రాయంలో ప్రభుత్వం ఉంది. నంబాల శంకరరావు స్కెచ్ వేస్తే ఇక తిరుగుండదు. అనేక కేసుల్లో ఆయన సూత్రధారి. పాత్రధారి. నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు కూడా ఉందంటే ఏ స్థాయి నేత అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 2010 సంవత్సరంలో బస్తర్ లో 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల మృతిలోనూ నంబాల కేశవరావుదే కీలకపాత్ర. మావోయిస్టు అగ్రనేత గణపతి రాజీనామాతో 2018 పార్టీకి సుప్రీం కమాండర్ గా బాధ్యతలు చేపట్టిన నంబాల కేశవరావు పార్టీలో అంచెలంచెలంచెలుగా ఎదిగారు. గెరిల్లా వ్యూహాలు రచించడం, ఐఈడీలు పేల్చడంలో నంబాల కేశవరావు దిట్ట. వరంగల్ ఆర్ఈసీలో ఇంజినీరింగ్ చేసిన నంబాల కేశవరావు ఎంటెక్ చేస్తున్న సమయంలో నక్సలిజానికి ఆకర్షితుయ్యాడు. 1983 నుంచి ఆయన అదృశ్య జీవితం గడుపుతున్నాడు.ఇరవై మంది మావోల మృతి అనేక కేసుల్లో... 1955లో శ్రీకాకుళం జిల్లా జియ్యన్నపేటలో కేశవరావు జన్మించారు. 1970ల నుంచే నక్సలైట్ ఉద్యమంలో చురుగ్గా ఉన్న కేశవరావు 1980లో ఒకసారి అరెస్ట్ అయిన నంబాల కేశవరావు 1987లో బస్తర్ అడవుల్లో కేశవరావు ఎల్టీటీఈ నుంచి శిక్షణ పొందారు. అంబుష్ టాక్టిక్స్, జిలెటిన్ హ్యాండ్లింగ్‌లో కేశవరావుకు శిక్షణ ఇచ్చారు. 1992లో పీపుల్స్ వార్ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన కేశవరావు 2018లో మావోయిస్టు ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్‌కౌంటర్ కావడం ఇదే తొలిసారి. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీగా ఉన్నారు. వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్న కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సోమును హతమార్చిన కేసులో కూడా నంబాల కేశవరావు స్కెచ్ వేశాడంటారు. చంద్రబాబు పై అలిపిరి లో దాడి కేసులోనూ ఆయన హస్తం ఉంది. నంబాల కేశవరావు మృతితో మావోయిస్టు ఉద్యమానికి భారీగా ఎదురుదెబ్బ తగిలింది.ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ పై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. మావోయిస్టులపై అతిపెద్ద విజయంగా ఆయన అన్నారు. దేశంలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో భాగంగా ఆపరేషన్ మావోయిస్టు కార్యక్రమం చేపట్టినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మావోయిజం మూలాలను చెరిపేస్తున్నామన్నప్రధాని మోదీ శాంతి భద్రతల కోసం మావోయిస్టులను అంతంచేస్తామని చెప్పారు. శాంతి భద్రతలను పరిరక్షించడం లో... కాగా ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ లో ఈరోజు ఇరవై ఏడు మంది మావోయిస్టులు మరణించడంపై ఆయన స్పందించారు. భద్రతాదళాల విజయం చూసి గర్వంగా ఉందన్న మోదీ, మావోయిజాన్ని తుదముట్టించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అడవుల్లో ఉంటూ అభివృద్ధికి అడ్డంపడుతూ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మోదీ అన్నారు. మావోయిస్టుల అగ్రనేతలు కూడా మరణించడంతో మావోలకు ఇది ఎదురు దెబ్బగా మోదీ అభిప్రాయపడ్డారు. ఈమేరకు ఎక్స్ లో మోడీ పోస్టు చేశారు.

# ప్రత్యేక అవసరాల విద్యార్థుల కోసం టీచర్ పోస్టులు

విజయవాడ, మే 22,పాఠశాల విద్యా శాఖకు సంబంధించి 2,260 టీచర్ పోస్టుల కల్పనకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. చి.ఖ.(అ) నెం. 132/ 2016 లో భారత సర్వోన్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు జారీచేసిన ఉత్తర్వులకు అనుగుణంగా 1136 ౨ఉబ, 1124 పాఠశాల సహాయకుల పోస్టులు మొత్తం 2,260 ఖాళీగా ఉన్న అదనపు పోస్టులుగా మార్చుతూ ఏప్రిల్ 15న పాఠశాల విద్యా శాఖ జారీ చేసిన ఉ.౨.ఓబ. నెం. 13 ను దృవీకరించేందుకు చేసిన ప్రతిపాదనకు ఏపీ మంత్రి మండలి ఆమోదం తెలిపింది.ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు విద్యావకాశాలను పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల కోసం 2,260 కొత్త పోస్టుల కల్పనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మేధోపరమైన వైకల్యాలు, ప్రత్యేక అభ్యాస వైకల్యాలు వంటి పరిస్థితులు ఉన్న వ్యక్తులకు తగిన విద్యాపరమైన మద్దతును అందించడమే దీని లక్ష్యమని మంత్రి మండలి భావించింది. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల విద్యా హక్కులను పునరుద్ధరించడంలో, విద్యా వ్యవస్థలో సమానత్వాన్ని ప్రోత్సహించడంలో ఇది కీలకమైన దశ.ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వివిధ కేటగిరీలలో 245 పోస్టుల కల్పనకు న్యాయ శాఖ చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. జిల్లా జడ్జి కేడర్లో రిజిస్ట్రార్ (జ్యుడీషియల్. ఎఎ), రిజిస్ట్రార్ (న్ఫ్రాస్ట్రక్చర్), ఎడిటర్, జాయింట్ రిజిస్ట్రార్లు, డిప్యూటీ రిజిస్ట్రార్లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, సెక్షన్ ఆఫీసర్లు, కోర్ట్ ఆఫీసర్లు, స్క్రూటినీ ఆఫీసర్ పోస్టులు భర్తీ చేయనున్నారువాటితో పాటు అకౌంట్స్ ఆఫీసర్, డిప్యూటీ సెక్షన్ ఆఫీసర్/ ట్రాన్స్‌లేటర్లు, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, కంప్యూటర్ ఆపరేటర్, అప్పుల్ డివిజన్ స్టెనో, అసిస్టెంట్లు, ఎగ్జామినర్లు, టైపిస్టులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, కాపియర్ మెషిన్ ఆపరేటర్లు, సీనియర్ సిస్టమ్ ఆఫీసర్, సిస్టమ్ ఆఫీసర్, సిస్టమ్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్లు, ప్రాజెక్ట్ లీడర్/ ప్రాజెక్ట్ హెడ్, మాడ్యూల్ లీడర్లు/ యూజర్ ఇంటర్ఫేస్(జఎ) వెబ్ డిజైనర్ల అదనపు పోస్టులకు అనుమతిని మంజూరు చేయాలని ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వివిధ కేటగిరీలలో రెండు నలభై ఐదు (245) పోస్టులను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# పసుపు దండు ప్రక్షాళన...



కడప, మే 22,తెలుగుదేశం పార్టీలో భారీగా ప్రక్షాళన మొదల కానుంది. మహానాడు సందర్భంగా నారా లోకేశ్ కు కీలక పదవి ఇవ్వనున్న నేపథ్యంలో పార్టీ కార్యవర్గాన్ని సమూలంగా మార్చనున్నారు. గతంలో ఉన్న వారిని కొందరిని కొనసాగించడంతో పాటు కొత్త వారిని పార్టీ కార్యవర్గంలోకి తీసుకోనున్నట్లు సమాచారం. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేశ్ పదవీ బాధ్యతలను చేపట్టనున్న సమయంలో ఆయన అనుకూలమైన టీంను చంద్రబాబు సెట్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. తొలి నుంచి పార్టీలో ఉన్నవారితో పాటుగా సీనియర్ నేతలను కూడా పార్టీ బలోపేతానికి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు మాత్రమే పరిమితం చేయనున్నారని తెలిసింది. పాదయాత్ర సందర్భంగా ... నారా లోకేశ్ 2024 కు ముందు రాష్ట్ర వ్యాప్తంగా యువగళం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర సక్సెస్ కావడానికి యువనేతలే కీలకంగా అన్ని ఏర్పాట్లు చేశారు. జనసమీకరణ దగ్గర నుంచి పాదయాత్ర తమ నియోజకవర్గంలోకి వచ్చినప్పుడు సభలు, సమావేశాలు, రోడ్ షోలకు సంబంధించిన ఏర్పాట్లను కూడా కొందరు యువనేతలు మాత్రమే పర్యవేక్షించారు. లోకేశ్ టీంతో టచ్ లో ఉండి తమ నియోజకవర్గంలో పాదయాత్రతో పాటు సభలు, సమావేశాలు, వివిధ వర్గాలతో చర్చలు వంటివి సక్సెస్ చేయడంలో యువ నేతలే కీలక భూమిక పోషించారు. లోకేశ్ తన పాదయాత్ర డెయిరీలో వారి పేర్లను కూడా నియోజకవర్గాల వారీగా నమోదు చేసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే అందులో కొందరికి నామినేటెడ్ పోస్టులు దక్కగా, మరికొందరికి పార్టీలో కీలక పదవులు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న పార్టీ కార్యవర్గాన్ని సమూలంగా మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. యువతతో పాటు సామాజికవర్గాలు, ప్రాంతాల వారీగా కూడా ఎంపిక చేసిన నేతలకు పదవులు ఇచ్చి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. గత ఐదేళ్లు అధికారంలో లేనప్పుడు యాక్టివ్ గా ఉన్న వారికి సయితం ఈ సారి పార్టీలో కీలక పదవులు వరించనున్నాయని చెబుతున్నారు. లోకేశ్ టీం వచ్చే ఎన్నికలకు సిద్ధమయ్యేలా ఈ కూర్పును చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలిసింది. పార్టీకి చెందిన అన్ని విభాగాలను కూడా ప్రక్షాళన చేయాలని నిర్ణయించారు. పార్టీ అనుబంధ విభాగాలైన విద్యార్థి, యువజన, మహిళ వంటి వాటికి కూడా కొత్త వారిని నియమించే అవకాశాలున్నట్లు తెలిసింది. ప్రస్తుతం నియమించే కార్యవర్గం ఎన్నికల వరకూ కొనసాగుతుందని, వారి నుంచి ఫీల్డ్ లెవెల్ ఫీడ్ బ్యాక్ తీసుకోవడం తో పాటు పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలను నారా లోకేశ్ చేపట్టనున్నారని అంటున్నారు. పార్టీ మొత్తాన్ని లోకేశ్ చేతుల్లో ఉంచి తాను పాలనపరమైన విషయాలను చూసుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకు అనుగుణంగా కసరత్తులు చేస్తున్నారని తెలిసింది. సీనియర్లను తొలగించడంతో పాటు కొత్తముఖాలకు చోటు కల్పించి పార్టీ పటిష్టతకు బాటలు వేయాలన్నది పార్టీ హైకమాండ్ ఆలోచనగా ఉంది.

## అనకాపల్లిలో టీడీపీ మినీ మహానాడు

అనకాపల్లి,పాయకరావుపేట నియోజకవర్గం,యస్ రాయవరం మండలం అడ్డురోడ్డులో అనకాపల్లి జిల్లా మినీ మహానాడు జరిగింది. హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో మినీ మహానాడు నిర్వహించారు. మినీ మహానాడులో అనకాపల్లి జిల్లా ఇంఛార్జ్ మంత్రి కొల్లురవీంద్ర,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు. మంత్రులు వంగలపూడి అనిత,కొల్లు రవీంద్ర,టిడిపి నాయకులు.జ్యోతి ప్రజ్వలన చేసి,తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు. మినీ మహానాడులో పలు తీర్మానాలు ఏకగ్రీవంగా అమోదించారు.

# కొణతాల, మండలి మౌనమేలా...

విజయవాడ, మే 22, జనసేన పార్టీకి ఆంధ్రప్రదేశ్ లో ఇరవై ఒక్క మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇద్దరు ఎంపీలున్నారు. కానీ ఇందులో నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్ మినహాయించిఎవరూ పెద్దగా యాక్టివ్ గా లేరు. కూటమి ప్రభుత్వంపై వస్తున్న విమర్శలకు గాని, విపక్షాలు చేస్తున్న ప్రచారంపై కానీ వీరు ఎవరూ స్పందించడం లేదు. మంగళగిరి లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి ఎమ్మెల్యేలు, ఎంపీలు వచ్చినప్పటికీ పవన్ కల్యాణ్ తో సమావేశమై వెళ్లిపోతున్నారు. అంతే తప్ప తమ నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధి పనుల గురించి కూడా వారు వివరించలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఏదైనా ఉంటే నాదెండ్లమనోహర్, కందుల దుర్గేశ్ మాత్రమే రెస్పాండ్ అవుతున్నారు.. ఎన్నికల ముందే తెలుస్తుందా? సీనియర్ నేతగా... పద్దెనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా లేనట్లే కనిపిస్తున్నారు. జనసేనకు చెందిన ఇరవై ఒక్క మంది ఎమ్మెల్యేలల్లో సీనియర్ నేతలు కూడా ఉన్నారు. మండలి బుద్ధప్రసాద్ అందులో ఒకరు. 2024 ఎన్నికలకు ముందు చివరి క్షణంలో పార్టీలో చేరి జనసేన టిక్కెట్ ను మండలి బుద్ధప్రసాద్ తెచ్చుకోగలిగారు. అవనిగడ్డ జనసేనలో కొంత అప్పట్లో వ్యతిరేకత వ్యక్తమయినా పెద్దమనిషి కావడం, వివాదాలకు దూరంగా ఉండే మండలి బుద్ధ ప్రసాద్ ను అభ్యర్థిగా ఎంపిక చేశారు. కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వ హయాంలో పనిచేయడమే కాకుండా రాజకీయంగా అనుభవమున్న నేతగా ఆయన గుర్తింపు పొందారు. మిగిలిన వారు కొత్తగా ఎంపికయినా మండలి బుద్ధ ప్రసాద్ లాంటి వాళ్లు మౌనంగా ఎందుకుంటున్నారన్నది జనసైనికులను వేధిస్తున్న ప్రశ్న. ఇక మరో సీనియర్ నేత అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ. ఈయన కూడా సీనియర్ నేత. మాజీ మంత్రిగా కాంగ్రెస్ లో పనిచేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఉన్న కొణతాల రామకృష్ణ తర్వాత వైసీపీలో చేరడం తర్వాత జగన్ తో విభేదాలు తలెత్తి బయటకు రావడం జరిగింది. దాదాపు కొన్నేళ్ల పాటు రాజకీయాలకు దూరంగా ఉన్న కొణతాల రామకృష్ణకు అన్ని సబ్జెక్టులపై అవగాహన ఉంది. 2024 ఎన్నికలకు ముందు ఆయన జనసేనలో చేరారు. ఆ టిక్కెట్ ను నాగబాబుకు అనుకున్నా చివరి నిమిషంలో పవన్ కల్యాణ్ కొణతాలకు కేటాయించారు. గెలిచినా కొణతాలకు సీనియర్ కోటాలో మాత్రం మంత్రి పదవి దక్కలేదు. అయితే ఇప్పుడు మండలి బుద్ధప్రసాద్, కొణతాల రామకృష్ణ ఇద్దరూ మౌనంగా ఉండటమే పార్టీలో చర్చనీయాంశమైంది. అసలు వీళ్లిద్దరికీ ఏమైందన్న అభిప్రాయం జనసైనికుల్లో కలుగుతుంది. సీనియర్ నేతలు, అనుభవమున్న లీడర్లు అయినా పవన్ కల్యాణ్ కు అన్ని విషయాల్లో చేదోడు, వాదోడుగా ఉండాల్సిన సమయంలో ఎందుకు దూరం పాటిస్తున్నారన్నది ఎవరికీ అర్థం కాకుండా ఉంది. రాష్ట్ర స్థాయి నేతలు వారి నియోజకవర్గాలకే పరిమితమయ్యారు. వారంతట వారే దూరమయ్యారా? లేక పవన్ కల్యాణ్ దూరం పెట్టారా? అన్న చర్చ కూడా పార్టీలో జరుగుతుంది. సబ్జెక్ట్ లపై కమాండ్ ఉన్న ఇద్దరు నేతలు కామ్ గా ఉండటం పార్టీకి మంచిది కాదని పలువురు జనసేన నాయకులే సూచిస్తున్నారు. మరి ఇందులో నిజానిజాలు ఏంటన్నది వారే చెప్పాల్సి ఉంది.

# వైసీపీ నుంచి మరో ఎంపీ జంప్

విజయవాడ, మే 22వైసీపీకి కష్టాలు అన్నీ ఒక్క మారు చుట్టుముడుతున్నాయి. అవి చూస్తే సినిమా కష్టాలు కావు, పొలిటికల్ రీల్ కష్టాలు, తాము అధికారంలోకి వస్తే అందరికీ సినిమా చూపిస్తామని వైసీపీ అధినాయకత్వం అనుకోవచ్చు కానీ చేతిలో నాలుగేళ్ళ పాటు అధికారం ఉన్న టీడీపీ కూటమి ఈ చాన్స్ ఎందుకు వదులుకుంటుంది. తప్పకుండా వైసీపీకి సినిమా చూపించేస్తోంది. ఇదిలా ఉంటే ఈసారి మహానాడు జగన్ సొంత ఇలాకా కడపలో ఏర్పాటు చేస్తున్నారు మరి అక్కడ మహానాడు అంటే ఆ వ్యూహం ఆ లెక్కలూ వేరే లెవెల్ లో ఉండాలి కదా. పైగా వైసీపీ కూసాలు కదిలిపోవాలి కదా. అది ఎలా జరుగుతుంది అంటే పెద్ద ఎత్తున వైసీపీ నుంచి బిగ్ షాట్స్ ని టీడీపీలోకి తీసుకుని వచ్చినపుడే అంటున్నారు ఆ విధంగా భారీ స్కెచ్ గీసి మరీ వైసీపీని దెబ్బ కొట్టే పనిలో టీడీపీ అధినాయకత్వం ఉంది అని అంటున్నారు. దాంతో మహానాడులో ఎవరూ ఊహించని విధంగా పెద్ద నాయకులే సైకిలెక్కుతారు అని అంటున్నారు. ఆ విధంగా చేరే వారిలో రాజ్యసభకు చెందిన ఒక ఎంపీ కూడా ఉంటారని అంటున్నారు. మరి ఆయన ఎవరు అన్నదే ఇక్కడ చర్చగా ఉంది వైసీపీకి 2024లో అధికారం కోల్పోయేనాటికి 11 మంది ఎంపీలు రాజ్యసభలో ఉన్నారు. అందులో నలుగురు ఇప్పటికే పార్టీని వీడిపోయారు. ఇక మిగిలిన వారిలో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, నిరజన్ రెడ్డి, మేడా రఘునాధరెడ్డి, ఆళ్ళ అయోధ్యా రామిరెడ్డి, పరిమళ్ నత్వనీ, పిల్లి సుభాష్ చంద్రబోస్ ఉన్నారు. ఇందులో పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ పదవీ కాలం వచ్చే ఏడాది జూన్ తో ముగుస్తోంది. సో వారు పార్టీ మారినా రాజ్యసభ ఎన్నికలు వచ్చినా ఆరు నెలల మించి కొత్త వారికి పదవి ఉండదు, సో వారి జోలికి ఎవరూ వెళ్ళరు, వారు కూడా ఈ సమయంలో రారు అని అంటున్నారు. అంటే మరో నలుగురు విషయంలోనే చర్చలు మళ్ళుతున్నాయి. ఆ నలుగురిలో వైవీ సుబ్బారెడ్డి జగన్ సొంత బాబాయ్,ఆయన్ని పక్కన పెడితే నిరంజన్ రెడ్డి జగన్ కి అత్యంత సన్నిహితుడు, సొంత లాయర్, ఇక ఆయనను కూడా కాదు అనుకుంటే ఇద్దరు పేర్ల మధ్యనే రాజకీయ చర్చ అంతా సాగుతోంది. ఆ ఇద్దరే గొల్ల బాబూరావు, మేడ మల్లికార్జున రెడ్డి. ఇందులో ఒకరు ఉత్తరాంధ్రా వాసి, విశాఖ జిల్లాకు చెందిన గొల్ల బాబూరావు, రెండవవారు కడప జిల్లాకు చెందిన వేడ రఘునాధరెడ్డి. 2030 ఏప్రిల్ 1 వరకూ ఉంది. అంటే కచ్చితంగా అయిదేళ్ళ పాటు పదవి ఉంది అన్న మాట. సో ఈ ఇద్దరి విషయంలోనే రాజకీయంగా అంతా చర్చిస్తున్నారు. గొల్ల బాబూరావు పేరు ఆ మధ్య వినిపించినా తనకు రాజకీయ జన్మ ఇచ్చిన వైఎస్సార్ కుటుంబాన్ని వీడేది లేదని చెప్పారు. మేడా మల్లికార్జున రెడ్డి కూడా గతంలోనే పార్టీని వీడను అని గట్టిగా చెప్పారు కానీ ఇది రాజకీయం కాబట్టి ఏమైనా జరగవచ్చు. అయితే వైసీపీ నుంచి బయటకు వస్తే తాము రాజీనామా చేసిన ఎంపీ సీటు తిరిగి తమకే ఇవ్వాలని ఒక కండిషన్ మీద మాత్రమే ఎవరు పదవి వదులుకున్నా చెబుతున్నారు అని అంటున్నారు. అంటే తాము పార్టీ మారుతాము కానీ ఎంపీ సీటు మళ్ళీ మాకే ఇవ్వాలని వారు కోరుతున్నారు.మరి ఆ షరతుని అటు టీడీపీ కానీ బీజేపీ కానీ అంగీకరిస్తే ఆయా పార్టీల తరఫున వీరు తిరిగి రాజ్యసభకు వెళ్ళే చాన్స్ ఉంది అంటున్నారు ఇప్పటికి అయితే టీడీపీ అధినాయకత్వం నుంచి ఒక హామీ తీసుకునే సదరు ఎంపీ వైసీపీని వీడడానికి సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. సో మహానాడులో వైసీపీకి బిగ్ షాక్ ఇచ్చేలా రాజ్యసభ ఎంపీ ఒకరు సైకిలెక్కుతారని దీనిని సంబంధిచిన లాంచనాలు అన్నీ పూర్తి అయ్యాయని అంటున్నారు. సో ఎవరా ఎంపీ ఏమా కథ అంటే మహానాడు వరకూ ఆగాల్సిందే అంటున్నారు.

# విశాఖలో వైసీపీ రిపేర్...

విశాఖపట్టణం, మే 22, ఉత్తరాంధ్ర అంతటా ప్రభంజనం వీచినా, వైసీపీ విజయం కోసం పరితపిస్తున్న ఆ ప్రాంతం మరేదో కాదు..స్టీల్ సిటీ విశాఖనే. 2019 ఎన్నికల్లో రాష్ట్ర మంతటా ప్రభంజనం సృష్టించినా విశాఖ సిటీలో మాత్రం వైసీపీ అంతగా ప్రభావం చూపలేకపోయింది. విశాఖ నాలుగు దిక్కులూ సైకిల్ పార్టీకే జై కొట్టాయి. విశాఖ అర్బన్ లో వైసీపీ అంతగా ప్రభావం చూపించలేకపోయింది. 2021లో జరిగిన జీవీఎంసీ ఎన్నికల్లో కూడా వైసీపీ బొటా బొటీ మెజారిటీనే సాధించింది. 30కి పైగా కార్పొరేషన్ వార్డులను టీడీపీ గెలుచుకుంది.ఇక మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో కూడా వైసీపీ పూర్తిగా తుడుచుకుపెట్టుకుపోగా..టీడీపీ రాష్ట్రస్థాయిలో 90శాతం మెజార్టీలను సాధించి రికార్డు సృష్టించింది. విశాఖను రాజధాని చేస్తామని ఎన్నికల బరిలోకి దిగినా సరే జనం మాత్రం కూటమివైపే మొగ్గుచూపారు. ఇక్కడ విజయం కోసం వైసీపీ ఎన్ని ప్రయోగాలు చేసినా సరే అందని పార్టీకి అందని ద్రాక్ష మాదిరే అవుతోందే తప్ప సక్సెస్ కాలేకపోతోంది.విశాఖలో వైసీపీని గాడిలో పెట్టేందుకు పార్టీ అధిష్టానం ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తూ వస్తోంది. ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ గా తొలుత విజయసాయి రెడ్డిని?ఆ తర్వాత వైవీ సుబ్బారెడ్డికి బాధ్యతలు అప్పగించినా సేమ్ సీన్ రిపీట్ అయింది. దీంతో ఇప్పుడు లేటెస్ట్ గా రీజనల్ కో ఆర్డినేటర్ గా కాకినాడ జిల్లాకు చెందిన కురసాల కన్నబాబుకు బాధ్యతలు అప్పగించారు.ఉత్తరాంధ్రాతో పాటు విశాఖలో ఓసీ కాపులు ఎక్కువగా ఉన్నారన్న కారణంతో సామాజిక కోణంలో ఆయన నియామకం జరిగిందన్న చర్చ నడుస్తోంది. అయితే కురసాలకు తోడుగా బీసీ నేత ప్రకాశం జిల్లాకు చెందిన సీనియర్ పొలిటీషియన్ కదిరి బాబూరావుని కూడా విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం పరిశీలకులుగా ఇటీవలే వైసీపీ అధిష్టానం నియమించింది.ఇలా పార్టీ కో ఆర్డినేటర్ లు, పరిశీలకులు, ఇన్ చార్జిలు సంగతి పక్కన పెడితే విశాఖ వైసీపీలో నాయకులకు కొదవలేదు. అయితే వీరి మధ్య కో ఆర్డినేషన్ అంతగా లేదన్నట్లుగా జిల్లా రాజకీయాల్లో వార్తలు విన్పిస్తున్నాయి. విశాఖలో పార్టీని పటిష్టం చేయాల్సిన బాధ్యత కాకినాడకు చెందిన కురసాల కన్నబాబు ప్రకాశం జిల్లాకు చెందిన బాబూరావు వీరిద్దరిపై ఉంది.వీరిద్దరూ తొలుత జిల్లాలో ఉన్న సీనియర్లు, జూనియర్లే కాకుండా స్థానిక నాయకులు, స్థానికేతర నాయకులు ఇలా అందరినీ కలుపుకుని పోవాల్సిన అవసరం ఉందన్న వాదన విన్పిస్తోంది. సామాజికవర్గాలవారీగా ఈక్వేషన్లను సరిచూసుకుంటూ ముందుకు సాగాలి. వీటిన్నింటి కంటే ముందుగా పార్టీ క్యాడర్ లో ఉన్న నిస్తేజాన్ని పోగొట్టి వారిలో ఉత్సాహాన్ని నింపేలా కార్యక్రమాలు చేపట్టాల్సిందేనని కొందరు కుండబద్దలు కొడుతున్నారు.వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో విశాఖలో వైసీపీని బలోపేతం చేయకపోతే మరోసారి సేమ్ సీన్ రిపీట్ అయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఇందుకు అనేక రిపేర్లు చేయాల్సి ఉందంటున్నారు. మరి ఆ రిపేర్లకు పార్లమెంట్ పరిశీలకలుగా వచ్చిన బాబూరావు హ్యాండ్ ఎంతవరకూ కలసి వస్తుందో..ఆయన లక్కీ హ్యాండ్ అవుతారా లేదా అన్నది తొందర్లో చూడాల్సి ఉందని పార్టీలో చర్చ నడుస్తోంది.

# బియ్యం డోర్ డెలివరీ ఆపి లిక్కర్ డోర్ డెలివరీ చేస్తున్నారు

## లిక్కర్ కేసుపై స్పందించిన వైఎస్ జగన్

తాడేపల్లి,లిక్కర్ అమ్మకాలు పెరిగితే లంచాలు ఇస్తారు. మా హయాంలో లిక్కర్ అమ్మకాలు తగ్గాయని మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం అయన మీడియాతో మాట్లాడారు. మద్యం తయారీ సంస్థలు నష్టపోయాయి. నష్టపోయినప్పుడు మద్యం సంస్థలు లంచాలు ఎందుకిస్తాయి. మద్యం విక్రయాలు ప్రైవేటుకి ఇస్తే లంచాలు ఇస్తారు. మా హయాంలో ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడిపింది. ప్రభుత్వమే మద్యందుకాణాలు నడిపిస్తే లంచాలు ఎక్కడివి. లిక్కర్ కుంభకోణాలు ఇప్పుడు టీడీపీ చేస్తోందని అయన మండిపడ్డారు. ఇప్పుడు ప్రతి మద్యం షాపులో పర్మిట్ రూమ్లు వచ్చాయి. బియ్యం డోర్ డెలివరీ ఆపి లిక్కర్ డోర్ డెలివరీ చేస్తున్నారు. ఇప్పుడు ఎంఆర్పీ కన్నా ఎక్కువ రేట్లకు లిక్కర్ అమ్మకాలు జరుగుతున్నాయి. ఎవరి పాలసీలో లంచాలకు ఆస్కారం ఉందో ఆలోచించాలని అన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## ఇంగ్లాండ్ పర్యటన కోసం భారత అండర్-19 జట్టును ప్రకటించిన బీసీసీఐ.. కెప్టెన్‌గా ఆయుష్ మాత్రే.. సూర్యవంశీకి చోటు..!



ఇంగ్లాండ్ పర్యటన కోసం భారత అండర్-19 జట్టును బీసీసీఐ ప్రకటించింది. ఈ పర్యటనలో భారత జట్టు మొత్తం ఎనిమిది మ్యాచ్‌లు ఆడనున్నది. ఇందులో ఇంగ్లాండ్ అండర్-19 జట్టుతో ఒక వార్మప్ మ్యాచ్, ఐదు వన్డేలు, రెండు మల్టీ-డే మ్యాచ్ ఆడనున్నది. ఈ సిరీస్ జూన్ 24 నుంచి మొదలవనున్నది. భారత అండర్-19 జట్టు కమాండ్ బాధ్యతలను చెన్నై సూపర్ కింగ్స్ సూపర్ స్టార్ యువ బ్యాట్స్‌మన్ ఆయుష్ మాత్రేకు అప్పగించారు. అదే సమయంలో 14 ఏళ్ల యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీకి సైతం జట్టులో చోటు దక్కింది. ఈ సీజన్ ఐపీఎల్‌లో వారిద్దరూ అద్భుతంగా రాణిస్తున్న విషయం తెలిసిందే. ఇంగ్లాండ్ టూర్ కోసం భారత జట్టును ప్రకటిస్తూ బీసీసీఐ ప్రెస్‌నోట్ విడుదల చేసింది. జూన్ 24 నుంచి జూలై 23 వరకు ఇంగ్లాండ్ పర్యటన కోసం భారత అండర్-19 జట్టును ఎంపిక చేసిందని పేర్కొంది. ఈ పర్యటనలో 50 ఓవర్ల ప్రాక్టీస్ మ్యాచ్, ఆ తర్వాత ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్, ఇంగ్లాండ్ అండర్-19తో రెండు మల్టీ-డే మ్యాచ్‌లు ఉంటాయని పేర్కొంది. మాత్రేకు కెప్టెన్‌గా అవకాశం కల్పించగా.. ముంబయి వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ అభిజ్ఞాన్ కుందును వైస్‌కెప్టెన్‌గా నియమించింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో రాజస్థాన్ రాయల్స్‌తో తరఫున బరిలోకి దిగిన వైభవ్ సూర్యవంశీకి సైతం చోటు కల్పించింది. బీహార్‌లోని సమస్తిపూర్‌కు చెందిన ఈ యువ ఆటగాడు ఐపీఎల్‌లో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు. గత నెలలో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 35 బంతుల్లో సెంచరీ సాధించిన విషయం తెలిసిందే. ఇది ఈ లీగ్‌లో రెండో వేగవంతమైన సెంచరీ కావడం విశేషం. సూర్యవంశి బీహార్ తరఫున ఐదు ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు, ఆరు లిస్ట్ ఏ మ్యాచ్‌లు ఆడాడు. కానీ, వాటిలో ఏ మ్యాచ్‌లోనూ సెంచరీ చేయలేదు. గత సంవత్సరం చెన్నైలో ఆస్ట్రేలియా అండర్-19తో జరిగిన తొలి యూత్ టెస్ట్‌లో వైభవ్ సెంచరీ చేశాడు. 17 ఏళ్ల మాత్రే తొమ్మిది ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లు, ఏడు లిస్ట్-ఎ మ్యాచ్‌లు ఆడి 962 పరుగులు చేశాడు. ఈ సీజన్ మధ్యలో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రితురాజ్ గైక్వాడ్ స్థానంలో ఓపెనర్‌గా బరిలోకి నిలిచాడు. కేరళ లెగ్ స్పిన్నర్ మహ్మద్ అన్నన్‌కు సైతం జట్టులో చోటు దక్కింది. అన్నన్ గత ఏడాది డిసెంబర్‌లో ఆస్ట్రేలియా అండర్-19తో జరిగిన మ్యాచ్‌లో అద్భుతంగా రాణించాడు. అన్నన్ ఆస్ట్రేలియా జట్టుతో జరిగిన రెండు యూత్ టెస్ట్‌ల్లో 16 వికెట్లు పడగొట్టి ఆ సిరీస్‌లో టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. పంజాబ్ ఆఫ్ స్పిన్నర్ అన్మోల్‌జిత్ సింగ్ కూడా జట్టులో చోటు దక్కించుకున్నాడు.

ఇంగ్లాండ్ పర్యటనకు భారత అండర్-19 జట్టు

ఆయుష్ మాత్రే (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్‌సింగ్ చావ్డా, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుందు (వైస్ కెప్టెన్ -వికెట్ కీపర్), హర్వంశ్ సింగ్ (వికెట్ కీపర్), ఆర్ఎస్ అంబరీష్, కనిష్క్ చౌహాన్, ఖిలాన్ పటేల్, హెనిల్ పటేల్, యుధాజిత్ గుహా, ప్రణవ్ రాఘవేంద్ర, మహ్మద్ ఎనాన్, ఆదిత్య రాణా, అన్మోల్‌జిత్ సింగ్.

స్టాండ్ బై ప్లేయర్స్ : నమన్ పుష్పక్, డీ దీపేష్, వేదాంత్ త్రివేది, వికల్ప్ తివారీ, అలంకృత్ రాపోల్ (వికెట్ కీపర్).

## హార్దిక్ పాండ్యా చెత్త కెప్టెన్సీ.. ముంబైకి పెనాల్టీగా నోబాల్!



ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఘోర తప్పిదం చేశాడు. గల్లీ క్రికెట్ తరహాలో బ్లండర్ మిస్టేక్ చేసి మూల్యం చెల్లించుకున్నాడు. క్రికెట్ బేసిక్ రూల్స్‌ను హార్దిక్ పాండ్యా మరిచిపోయాడు. నిబంధనలకు విరుద్ధంగా ఆన్‌సైడ్‌లో ఐదుగురికి మించి ఫీల్డర్లు ఉండకూడదు. కానీ విల్‌జాక్స్ వేసిన ఐదో ఓవర్‌లో హార్దిక్ పాండ్యా ఆఫ్ సైడ్ కేవలం ముగ్గురు ఫీలర్లను మాత్రమే పెట్టాడు. ఈ విషయాన్ని గమనించిన అంపైర్.. రూల్స్ ప్రకారం నోబాల్‌గా ప్రకటించి ముంబై ఇండియన్స్‌కు పెనాల్టీ విధించాడు. ఈ నోబాల్‌ను విలిజాక్స్ వేయగా.. విప్రజ్ నిగమ్ ఎదుర్కొన్నాడు. హార్దిక్ పాండ్యా సిల్లీ మిస్టేక్‌పై అభిమానులు, మాజీ క్రికెటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కెప్టెన్‌గా ఇంత ఘోర తప్పిదం ఎలా చేశావని, వికెట్ కీపర్ ఏం చేస్తున్నాడని మండిపడుతున్నారు. చూసుకోవాలి కదా బ్రో అంటూ మీమ్స్ ట్రెండ్ చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో 59 పరుగుల తేడాతో విజయం సాధించిన ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించగా.. ఢిల్లీ క్యాపిటల్స్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 180 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(43 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 73 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. నమన్ ధీర్(8 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 24 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో ముఖేష్ కుమార్(2/48) రెండు వికెట్లు తీయగా.. దుష్మంత్ చమీరా, ముస్తాఫిజుర్ రెహ్మాన్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీసారు. చివరి 2 ఓవర్లలో ముంబై 48 పరుగులు చేయడం గమనార్హం. 19వ ఓవర్ వేసిన ముఖేష్ కుమార్ 27 పరుగులిచ్చి ఢిల్లీ క్యాపిటల్స్ కొంపముంచాడు. అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 18.2 ఓవర్లలో 121 పరుగులకు కుప్పకూలింది. సమీర్ రిజ్వీ(35 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 39), విప్రజ్ నిగమ్(11 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 20) టాప్ స్కోరర్లుగా నిలిచారు. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ముంబై బౌలర్లలో మిచెల్ సాంట్నర్(3/11), జస్‌ప్రీత్ బుమ్రా(3/12) మూడేసి వికెట్లతో ఢిల్లీ పతనాన్ని శాసించారు. ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, విల్ జాక్స్, కర్ణ్ శర్మ తలో వికెట్ తీసారు.

## చరిత్ర సృష్టించిన జస్‌ప్రీత్ బుమ్రా.. ప్రపంచంలోనే తొలి బౌలర్‌గా..!

ముంబై ఇండియన్స్ స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధికసార్లు 3 వికెట్ల ఘనతను అందుకున్న తొలి బౌలర్‌గా నిలిచాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో బుధవారం ముంబై వేదికగా జరిగిన నాకౌట్ తరహా మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా(3/12) మూడు వికెట్లతో ముంబై ఇండియన్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్‌లో బుమ్రాకు ఇది 25వ మూడు వికెట్ల ఘనత. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో బుమ్రా, చాహల్ మాత్రమే 20 సార్లకు పైగా మూడు వికెట్లు పడగొట్టారు. చాహల్ 22 సార్లు మూడు వికెట్లు తీసాడు. ఈ జాబితాలో బుమ్రా(25), చాహల్(22), తర్వాత లసిత్ మలింగా(19), రవీంద్ర జడేజా(17), అమిత్ మిశ్రా(17), సునీల్ నరైన్(17), హర్షల్ పటేల్(17) ఉన్నారు. ఈ సీజన్ ఆరంభంలోనే బుమ్రా.. ముంబై తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అతను లసిత్ మలింగా రికార్డ్‌ను అధిగమించాడు. బుమ్రా ఇప్పటి వరకు 181 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్‌లోనే అత్యధిక వికెట్లు తీసిన జాబితాలో ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు. మూడో పేసర్‌గా నిలిచాడు. ఈ సీజన్‌లో బుమ్రా 9 మ్యాచ్‌లు ఆడి 16 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో 59 పరుగుల తేడాతో విజయం సాధించిన ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 180 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(43 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 73 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. నమన్ ధీర్(8 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 24 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో ముఖేష్ కుమార్(2/48) రెండు వికెట్లు తీయగా.. దుష్మంత్ చమీరా, ముస్తాఫిజుర్ రెహ్మాన్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీసారు. చివరి 2 ఓవర్లలో ముంబై 48 పరుగులు చేయడం గమనార్హం. 19వ ఓవర్ వేసిన ముఖేష్ కుమార్ 27 పరుగులిచ్చి ఢిల్లీ క్యాపిటల్స్ కొంపముంచాడు. అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 18.2 ఓవర్లలో 121 పరుగులకు కుప్పకూలింది. సమీర్ రిజ్వీ(35 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 39), విప్రజ్ నిగమ్(11 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 20) టాప్ స్కోరర్లుగా నిలిచారు. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ముంబై బౌలర్లలో మిచెల్ సాంట్నర్(3/11), జస్‌ప్రీత్ బుమ్రా(3/12) మూడేసి వికెట్లతో ఢిల్లీ పతనాన్ని శాసించారు. ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, విల్ జాక్స్, కర్ణ్ శర్మ తలో వికెట్ తీసారు.



## సెన్కోకాయ్ కరాటేకు ప్రపంచ గుర్తింపు


### ఫలించిన మాస్టర్ శాస్వత్‌కుమార్ కృషి






హైదరాబాద్, హైదరాబాద్‌కు చెందిన కరాటే మాస్టర్ హన్షి శాస్వత్‌కుమార్ కృషి ఫలించింది. మార్షల్ ఆర్ట్స్‌లో డాక్టరేట్ పొందిన 36 ఏండ్ల శాస్వత్‌కుమార్ పలు అరుదైన రికార్డులను సొంతం చేసుకున్నాడు. 10 సెకన్ల వ్యవధిలో 112 బ్యాక్‌ఫిస్ట్ పంచ్‌లు సంధించి ప్రపంచంలోనే ఫాస్టెస్ట్ బ్యాక్‌ఫిస్ట్ పంచర్‌గా రికార్డుల్లోకెక్కాడు. అంతటితో ఆగకుండా గత ఆరేండ్లుగా కరాటేలో వినూత్న ప్రయోగాలకు తోడు తన అద్భుత నైపుణ్యాన్ని జోడిస్తూ భారత్‌లోనే తొలిసారి కరాటేలో కొత్త రకం 'సెన్కోకాయ్ కరాటే'ను ఆవిష్కరించాడు. దీనిపై శాస్వత్‌కుమార్ మాట్లాడుతూ 'సెన్కోకాయ్ కరాటేకు ఇటీవలే జపాన్ మార్షల్ ఆర్ట్స్ నిపుణుల నుంచి గుర్తింపు లభించింది. జపాన్ గ్రాండ్‌మాస్టర్ల సలహాలకు కఠోరమైన ప్రాక్టీస్‌తో కరాటేలో కొత్త శైలిని తీసుకొచ్చాను. షాటోకాన్, క్యోకుశిన్, మార్షల్ ఆర్ట్స్ కాంబినేషన్‌లో సెన్కోకాయ్ కరాటే ఉంటుంది. సమాజంలో పోకిరీల ఆటకట్టించేందుకు అమ్మాయిలకు ఇది సెల్ఫ్ డిఫెన్స్‌గా ఉపయోగపడుతుంది. సెన్కోకాయ్ కరాటేలో పది వర్జినల్ కటా ఫీచర్లు ఉంటాయి' అని వివరించాడు. జపాన్ మార్షల్ ఆర్ట్స్ నుంచి శాస్వత్‌కుమార్ 10వ డాన్ బ్లాక్‌బెల్ట్ అందుకోవడం విశేషం.

## ప్లేఆఫ్స్‌కు ముందు ఆర్సీబీ జట్టులోకి డేంజరస్ ప్లేయర్



ఐపీఎల్ 2025 పోరు కొనసాగుతోంది. రజత్ పాటిదార్ నేతృత్వంలోని ఆర్సీబీ అద్భుతంగా రాణించి ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. ఇప్పుడు ఆర్సీబీ జట్టు దృష్టి అంతా ప్లేఆఫ్స్‌లో జరగనున్న మ్యాచ్‌పైనే ఉంది. ప్రస్తుతం ఆర్సీబీ 17 పాయింట్లతో పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉంది. ప్లేఆఫ్స్‌కు చేరుకున్న తర్వాత ఆర్సీబీ తన జట్టులోకి ఓ డేంజరస్ ఆటగాడిని చేర్చుకుంది. ఈ ఆటగాడిని జాకబ్ బెథెల్‌కు టెంపరరీ రీప్లేస్‌మెంట్‌ను ఆర్సీబీ ప్రకటించింది. ప్లేఆఫ్ మ్యాచ్‌ల కోసం ఆర్సీబీ తమ జట్టులో జాకబ్ బెథెల్ స్థానంలో న్యూజిలాండ్ వికెట్ కీపర్, బ్యాటర్ టిమ్ సీఫెర్ట్‌ను రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది. ఇంగ్లాండ్ జట్టు తరఫున ఆడేందుకు జాకబ్ బెథెల్ ఐపీఎల్ 2025కి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. జాకబ్ బెథెల్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో జరగబోయే మ్యాచ్ అనంతరం ఇంగ్లాండ్ జాతీయ జట్టులో చేరతాడని తెలిసింది. లీగ్‌లో తమ చివరి మ్యాచ్ , ప్లేఆఫ్స్‌కు టిమ్ సీఫెర్ట్ అందుబాటులో ఉంటాడని ఆర్సీబీ వెల్లడించింది. 30 ఏళ్ల టిమ్ సీఫెర్ట్ తొలిసారి ఆర్సీబీ జట్టులో చేరాడు. గతంలో సీఫెర్ట్ ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఆడాడు. సీఫెర్ట్ న్యూజిలాండ్ తరఫున 66 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. టిమ్ సీఫెర్ట్ ఇప్పటివరకు ఆడిన 4 వన్డేల్లో 19.66 సగటుతో 59 పరుగులు చేశాడు. ఇది కాకుండా టిమ్ సీఫెర్ట్ 66 టీ20 మ్యాచ్‌ల్లో 28 సగటుతో 1540 పరుగులు చేశాడు. సీఫెర్ట్ 10 అర్థ సెంచరీలు కూడా చేశాడు. టిమ్ సీఫెర్ట్‌కు ప్రపంచంలోని దాదాపు అన్ని టీ20 లీగ్‌లలో ఆడిన అనుభవం ఉంది. టిమ్ సీఫెర్ట్ పీఎస్ఎల్, ఇంటర్నేషనల్ టీ20, బిగ్ బాష్, కరేబియన్ ప్రీమియర్ లీగ్, లంక ప్రీమియర్ లీగ్‌లలో పాల్గొన్నాడు. పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో 16 మ్యాచ్‌ల్లో 408 పరుగులు చేశాడు. ఇది కాకుండా సీఫెర్ట్ కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో 788 పరుగులు చేశాడు. లంక ప్రీమియర్ లీగ్‌లో సీఫెర్ట్ పేరు మీద 631 పరుగులు ఉన్నాయి. సీఫెర్ట్ ఇప్పుడు ఐపీఎల్ 2025లో ఆర్సీబీపై తనదైన ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నాడు. విరాట్ కోహ్లి, భువనేశ్వర్ కుమార్, కృనాల్ పాండ్యా, రజత్ పాటిదార్, యశ్ దయాల్, లియామ్ లివింగ్‌స్టోన్, ఫిల్ సాల్ట్, జితేష్ శర్మ, రసిఖ్ దార్, స్వప్నిల్ సింగ్, టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, మనోజ్ భాండాగే, టిమ్ సీఫర్ట్, స్వస్తిక్ చికారా.

## ఆర్‌సీబీకి వ్యతిరేకంగా ఆడాలని మెసేజ్‌లు వస్తున్నాయి: బెన్ కట్టింగ్

ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ బెన్ కట్టింగ్ పేరును రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానులు అస్సలు మరిచిపోరు. ఐపీఎల్ 2016 ఫైనల్‌ను ఆర్‌సీబీ అభిమానులకు ఈ ఆసీస్ ఆటగాడు పీడకలగా మిగిల్చాడు. ఆ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిథ్యం వహించిన బెన్ కట్టింగ్.. బెంగళూరు వేదికగా ఆర్‌సీబీ జరిగిన ఫైనల్లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆరెంజ్ ఆర్మీకి టైటిల్ అందించాడు. చివర్లో బ్యాటింగ్ వచ్చి కేవలం 15 బంతుల్లోనే 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 39 పరుగులు చేసిన బెన్ కట్టింగ్.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు 208 పరుగుల భారీ లక్ష్యాన్ని అందించాడు. ఆ తర్వాత డేంజరస్ క్రిస్ గేల్‌తో పాటు కేఎల్ రాహుల్‌లను ఔట్ చేసి ఆర్‌సీబీ పతనాన్ని శాసించాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. తాజాగా ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మ్యాచ్ గురించి మాట్లాడిన బెన్ కట్టింగ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. బెంగళూరులోని ఆ రాత్రిని అస్సలు మరిచిపోలేనని తెలిపాడు. తాను మర్చిపోదామనుకున్న అభిమానులు రోజు వందల మెసేజ్‌లతో గుర్తు చేస్తారని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఆర్‌సీబీకి వ్యతిరేకంగా ఇతర జట్లలోకి రిప్లేస్‌మెంట్‌గా రావాలని రోజుకు 150 మెసేజ్‌లు వస్తున్నాయని చెప్పాడు.'నేను నా ప్రైవేట్ ఇన్‌స్టాగ్రామ్ మెసేజ్‌లను చూస్తే, ప్రతిరోజూ 150 మెసేజ్‌లు ఉంటాయి, అందులో 'ఖీఅఃకి వ్యతిరేకంగా వచ్చే ఏ జట్టుకైనా ఐపీఎల్‌లో రీప్లేస్‌మెంట్‌గా అందుబాటులో ఉండగలవా?' అని అభిమానులు ప్రశ్నిస్తుంటారు'అని బెన్ కట్టింగ్ చెప్పుకొచ్చాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో తన ప్రయాణాన్ని ఎప్పుడూ మరిచిపోలేనని చెప్పాడు. ప్రస్తుతం కెరీర్ చివరి దశలో ఉన్న బెన్ కట్టింగ్.. వెన్నెముకకు వరుసగా తీవ్రమైన గాయాలు కావడంతో బౌలింగ్ చేయలేకపోతున్నాడు. చివరిసారిగా అతను ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్‌లో కనిపించాడు. ప్రస్తుతం అతను రియల్ ఎస్టేట్‌లో తన రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. తన వ్యాపార సంస్థకు గోల్కొండ ప్రాపర్టీ గ్రూప్ అని పేరు పెట్టాడు. హైదరాబాద్‌లోని గోల్కొండ కోటకు గుర్తుగా ఈ పేరు పెట్టానని బెన్ కట్టింగ్ వెల్లడించాడు. రోహిత్ కాదు.. ఆ ఇద్దరి వల్లే కెప్టెన్‌గా నా పని ఈజీ అవుతోంది: హార్దిక్ పాండ్యా"రోహిత్ కాదు.. ఆ ఇద్దరి వల్లే కెప్టెన్‌గా నా పని ఈజీ అవుతోంది: హార్దిక్ పాండ్యా"ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్(2014), సన్‌రైజర్స్ హైదరాబాద్ (2016-2017), ముంబై ఇండియన్స్ (2018-2019), కోల్‌కతా నైట్ రైడర్స్ (2021) జట్లకు ప్రాతినిధ్యం వహించిన బెన్ కట్టింగ్.. మొత్తం 21 మ్యాచ్‌లు ఆడి 238 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 10 వికెట్లు తీసాడు. 2016 సీజన్ ఫైనల్లో అత్యుత్తమ ప్రదర్శన చేశాడు.


# ఈ చిట్కాలను పాటించండి.. మీ వయసును బట్టి వెన్నెముకను మెరుగా తయారు చేసుకోండి..




మన శరీరంలోని గుండె తర్వాత అత్యంత ముఖ్యమైన వాటిలో ఇదొకటి. ఇది లేనిదే మనం కూర్చోలేము. సరిగ్గా నిలబడలేము. అదేంటంటే వెన్నెముక. ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరు ఉద్యోగస్తులైనా, విద్యార్థులతో పాటు ఇతరులు ఎవరైనా వారి వారి పనుల్లో ఇది సక్రమంగా ఉంటేనే అన్ని పనులు సక్రమంగా జరుగుతాయి. లేదంటే ఇబ్బందులు తప్పవు. వయసు పెరిగేకొద్దీ దీనిమీద ప్రభావం ఎక్కువగా పడుతూ ఉంటుంది. సాధారణంగా 40 ఏళ్లు దాటాక దీని ప్రభావం ఉంటుంది. కానీ ప్రస్తుతం ఈ వెన్నెముక దెబ్బకు 30 ఏళ్ల వయసులోనే వృద్ధాప్యం ప్రారంభమవుతోంది. ఇది ఎలా జరుగుతుందంటే వెన్నెముక కాలంతో దాని స్థితిస్థాపకతను కోల్పోయినప్పుడు మీరు తీవ్రమైన వెన్నునొప్పిని అనుభవిస్తారు, ఇది మీ జీవన నాణ్యతను క్షీణిస్తుంది. అంతేకాదు మీ రోజువారీ పనులకు కూడా తీవ్ర ఆటంకం కలిగిస్తుంది.



ఇలాంటి ఆటంకాలను అవలీలగా ఎదుర్కొనేందుకు ఈ చిట్కాలను పాటించండి. మీ వెన్నెముకను పది కాలాల పాటు భద్రంగా కాపాడుకోండి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూరోలాజికల్ డిజార్డర్స్ అండ్ స్ట్రోక్ నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, వెన్నెముక నొప్పికి ప్రధాన కారణం వెన్నెముక వ్యాధులు, ఇవి వాపు, చంచలత. ఇవి వెన్నెముక యొక్క కదలికను తగ్గిస్తాయి.. యాక్టివ్ గా ఉండండి... యాక్టివ్ గా ఉండండి..వెన్నెముక, ఎముక, గుండె మరియు శరీర భాగాల ఆరోగ్యానికి చురుకుగా ఉండటం చాలా ముఖ్యం. మీరు ఎంత చురుకుగా ఉంటారో మీ వెన్నెముక ఆరోగ్యానికి అంతే దోహదం చేస్తుంది. వ్యాయామశాలకు వెళ్లండి. ఈత కొట్టండి. రోజు కొద్ది దూరం నడవండి. పిల్లలతో కలిసి ఆడుకోండి లేదా మిమ్మల్ని మీరు చురుకుగా ఉంచడానికి మరియు జీవితానికి సక్రమంగా ఉండటానికి ఏదైనా చిన్న పని చేయండి2. స్థిరత్వాన్ని మెరుగుపరుచుకోండి.. 2. స్థిరత్వాన్ని మెరుగుపరుచుకోండి..మీ వెన్నెముక ఆరోగ్యాన్ని ప్రోత్సహించేటప్పుడు వశ్యత ముఖ్యం. ప్రతిరోజూ సాగదీయడం మిమ్మల్ని సరళంగా చేస్తుంది. ఇది సాధారణ ఉమ్మడి విధులను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది గట్టి కండరాల నుండి ఉపశమనం ఇస్తుంది.మీ శరీర స్థిరత్వాన్ని మెరుగుపరుస్తుంది. మంచి నిద్ర భంగిమ ముఖ్యం..3. మంచి నిద్ర భంగిమ ముఖ్యం..ప్రతిరోజూ ఎన్ని పనులు చేస్తూ, అనేక రకాలుగా కష్టపడే మీరు మీ శరీరానికి తగినంత విశ్రాంతి ఇవ్వాలి.



మరుసటి రోజుకు అందులో చైతన్యం నింపాలి. దీనికి దిండు మరియు మంచం సౌకర్యవంతంగా ఉంటే ఇవి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి, ఎందుకంటే అవి వెన్నెముకను సౌకర్యవంతమైన రీతిలో విశ్రాంతి తీసుకోవడానికి అనుమతిస్తాయి. వెన్నెముకపై ఒత్తిడిని నివారించడానికి కడుపు ద్వారా కాకుండా పక్కకి తిరిగి నిద్ర పోయేందుకు ప్రయత్నించండి.4. ఎక్కువ బరువులు ఎత్తొద్దు..4. ఎక్కువ బరువులు ఎత్తొద్దు..మీరు ప్రతిరోజూ మీ శరీర బరువులో 25% కంటే ఎక్కువ బరువులు ఎత్తడం మానుకోవాలి ఎందుకంటే ఇది వెన్నెముకకు చాలా ఇబ్బంది కావచ్చు లేదా హెర్నియేటెడ్ డిస్క్ కలిగిస్తుంది. ఒకవేళ మీరు ఒక భారీ వస్తువును ఎత్తబోతున్నట్లయితే, నడుము నుండి కాళ్ళ నుండి క్రిందికి వంగి, బరువును నెమ్మదిగా ఎత్తండి. లేదంటే అనేక వెన్నెముక సమస్యలకు దారితీయవచ్చు కాబట్టి దాన్ని ఎప్పుడూ కుదుపులో ఎత్తకండి. ప్రతిరోజూ వ్యాయామంతో.. 5. ప్రతిరోజూ వ్యాయామంతో..మన వెన్నెముకకు వ్యాయామం మద్దతు ఇస్తుంది. దీని వల్ల ఉదర కండరాలు బలంగా ఉంటాయి. వస్తువులను నిలబెట్టడానికి మరియు ఎత్తడానికి మనకు సహాయపడతాయి. వృద్ధాప్యం వరకు మీకు మద్దతు ఇచ్చే బలమైన కండరాలను




నిర్మించడానికి వంతెన వ్యాయామం మరియు కటి వంపు వంటి రోజూ వ్యాయామం చేయండ.6.సరైన బూట్లు వేసుకోండి.. 6.సరైన బూట్లు వేసుకోండి..వెన్నెవక యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో బూట్లు తక్కువ ప్రాముఖ్యత ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ వెనుక భాగానికి మద్దతు ఇవ్వడానికి మరియు మంచి సహాయక స్థావరాన్ని అందించడం ద్వారా వెన్నెముక మరియు శరీరాన్ని సమర్థవంతం చేయడానికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గట్టి లేదా అతిగా వదులుగా ఉండే బూట్లు ధరించడం మానుకోండి. మడమల వెనుక నుండి సరిగ్గా సరిపోయే వాటిని ధరించండి.) మొబైల్ వాడటంలో జాగ్రత్త..7) మొబైల్ వాడటంలో జాగ్రత్త..మొబైల్‌ను మన శరీరంలోని తప్పుడు స్థానాల్లో ఉపయోగించడం అనారోగ్యకరమైన అలవాటు, ఈ రోజుల్లో పెద్ద సంఖ్యలో చాలా మంది యొక్క వెన్నెముకను ఇది ప్రభావితం చేస్తుంది. చాలా మంది ప్రజలు తమ మొబైల్‌ను నిరంతరం కొన్ని స్థానాల్లో ఉంచడం వల్ల తీవ్రమైన వెన్నెముక నొప్పి వస్తుంది. అధిక వంపును నివారించడానికి మీ ఫోన్‌ను కంటి లేదా ఛాతీ స్థాయిలో ఉంచండి. ఎల్లప్పుడూ నేరుగా కూర్చుని మొబైల్ వాడండి.8) రెస్ట్ తీసుకోండి.. ఆ8) రెస్ట్ తీసుకోండి..ఒకే స్థితిలో నిరంతరం పనిచేయడం వలన అలసట వస్తుంది. ఇది మన వెన్నుపాముకు హానికరం. కార్యాలయంలో తరచుగా స్థానాలను మార్చండి, మీ సౌకర్యానికి అనుగుణంగా కార్యాలయ కుర్చీని సర్దుబాటు చేయండి. స్క్రీన్ వైపు ముందుకు సాగకండి. వెన్నెముకకు కంఫర్ట్ గా ఉండేలా పని చేయండి. ప్రతి 20-30 నిమిషాలకు నడవడం మర్చిపోవద్దు.9. చిరోప్రాక్టర్ తో సంప్రదింపులు..9. చిరోప్రాక్టర్ తో సంప్రదింపులు..మీ చిరోప్రాక్టర్‌తో రెగ్యులర్ సంప్రదింపులు తప్పనిసరి చేయాలి. ఎందుకంటే మీ వెన్నెముకను బలంగా మరియు ఆరోగ్యంగా ఉంచడానికి ఉత్తమమైన నిద్ర స్థానాలు మరియు ఇతర సర్దుబాట్లను అర్థం చేసుకోవడానికి ఇది మీకు సహాయపడుతుంది. సరైన మందులతో హెచ్చరిక సంకేతాలను అర్థం చేసుకోవడంలో కూడా ఇవి సహాయపడతాయి10. మంచి ఆహారం తీసుకోండి..10. మంచి ఆహారం తీసుకోండి..


మీ వెన్నెముకను ఆరోగ్యంగా మరియు బలంగా ఉంచడానికి మీ ఆహారంలో చేపలు, పాల ఉత్పత్తులు, అవోకాడో మరియు మొక్కల ఆధారిత ప్రోటీన్లను చేర్చండి. మీరు ఊబకాయం కలిగి ఉంటే, ఎక్కువ బరువు మీ వెన్నెముకపై ఒత్తిడి తెచ్చి నొప్పిని కలిగించవచ్చు కాబట్టి మీ శరీర కొవ్వును తగ్గించడానికి ప్రయత్నించండి.11)

చెడు అలవాట్లను వదిలేయండి..11) చెడు అలవాట్లను వదిలేయండి..ఆరోగ్యకరమైన వెన్నెముకను కాపాడుకోవడానికి, ధూమపానం, మద్యం సేవించడం మరియు మాదకద్రవ్య దుర్వినియోగం వంటి అన్ని చెడు అలవాట్లను మానుకోండి. ఇవి రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తాయి. వీటివల్ల ఎముకలు మరియు వెన్నుపాము బలహీనపడతాయి. అలాగే, ఇది అనేక క్షీణించిన వెన్నెముక డిస్క్ వ్యాధులు మరియు ప్రారంభ వెన్నెముక ఆర్థరైటిస్ అభివృద్ధికి దారితీస్తుంది.ఈ చిట్కాలను పాటించండి.మీ వెన్నెముకను బలపరుచుకోండి.. మీరు కలకాలం ఆరోగ్యంగా జీవించండి.


# కిడ్నీలో రాళ్ళు: వంటగదిలోని ఈ పదార్థాలు చాలు కరిగించడానికి



మానవ శరీరం ఒక స్వయం చోదక యంత్రం లాంటిది. మానవ నిర్మిత యంత్రం ఎలా వివిధ భాగాల నుండి మిగిలిని అన్ని భాగాలను ఆధారంగా పనిచేస్తుంది. ఈ యంత్రం దాని స్వంత పనులను కలిగి ఉన్నట్లే ఇది ఎముకతో నిండిన మనిషి శరీరంమనే యంత్రాన్ని సమగ్రంగా మరియు విజయవంతంగా ఆపరేట్ చేయడానికి సహాయపడుతుంది. శ్వాస కోసం ఊపిరితిత్తులు, పని కోసం చేతులు, నడక కోసం కాళ్ళు, జా&ఝపకశక్తికి కోసం మెదడు, రక్త కదలికకు గుండె, చూడటానికి కళ్ళు మొదలైనవి వాటికి మరిన్ని అవయవాలు తనలో చేర్చుకోబడినవి. మరియు ఆ అవయవాలు ఉండే వరకు వాటి పనితీరును చక్కగా నిర్వహిస్తాయి. ఒక అవయవం తన పనిని తాను చేయడానికి సంకోచించినప్పుడల్లా ప్రభావం మొత్తం శరీరంపై ఉంటుంది.ఈ రోజు మనం మాట్లాడబోయేది ఏమిటంటే మూత్రపిండాలు. మూత్రపిండాలు శరీరంలో అతి ముఖ్యమైన అవయవం మరియు మానవ శరీరంలో అతి ముఖ్యమైన అవయవంగా పిలిచే ఈ కిడ్నీలు శరీరంలోని ముఖ్యంగా రక్తంలోని మలినాలను శుద్ధి చేయడానికి వాటిని బహిర్గతం చేయడం ద్వారా మొత్తం శరీరాన్ని శుభ్రంగా ఉంచడానికి సహాయపడుతుంది. మానవ నిర్మిత యంత్రాలు ఎప్పటికప్పుడు వాటి



సామర్థ్యాన్ని కాపాడుకునే విధంగా మన శరీరం యొక్క అంతర్నిర్మిత అవయవాల రక్షణకు కూడా మనము బాధ్యత వహిస్తాము. మన అవయవాలను ఎలా శుభ్రంగా ఉంచుకోవాలో మనందరికీ తెలుసు. మన మొత్తం ఆరోగ్యం కోసం రోజుకు ఇరవై నాలుగు గంటలు మన శరీర అంతర్గత అవయవాలను ఎలా శుభ్రంగా ఉంచుకోవాలి? ఇది ఇబ్బందికరమైన ప్రశ్నే అయినా చింతించకండి . ఈ వ్యాసంలో మేము మీకు చెప్పబోయే విషయమేమిటంటే మీరు ఎల్లప్పుడూ ఆసుపత్రి మెట్లు ఎక్కాల్సిన అవసరం లేదు. మన ఇంట్లోలో ముఖ్యంగా మన వంటగదిలో మనకు లభించే పదార్థాలతోటే మన అంతర్గత అవయవాలను శుభ్రంగా ఉంచుకోవచ్చు.కిడ్నీ స్టోన్స్ సమస్యను సాధారణ హోం రెమెడీస్‌తో ఎలా పరిష్కరించగలరు?కిడ్నీ స్టోన్స్ సమస్యను సాధారణ హోం రెమెడీస్‌తో ఎలా పరిష్కరించగలరు?ఎల్లప్పుడూ సమర్థవంతంగా పనిచేస్తున్న మన మూత్రపిండాలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి? మొదటి మరియు అతి ముఖ్యమైన సమస్య మూత్ర పిండాల్లో రాళ్లు ఏర్పడటం. అవును మూత్రపిండాలలో రాళ్ళు ఉత్పత్తి అవుతాయి మరియు ఇవి చాలా సమస్యలకు దారితీస్తాయి. ఈ రకమైన సమస్యలు మనం అనుకున్నదానికంటే ఎక్కువగా కనిపిస్తాయి. నేషనల్ బయోటెక్నాలజీ ఇన్ఫర్మేషన్ సెంటర్ (ఔఅఃఎ)అభిప్రాయం ప్రకారం మొత్తం భారతీయ జనాభాలో మూడింట ఒక వంతు సుమారు 12% మందికి ఈ సమస్య ఉంది మరియు వారిలో 50% మందికి ఈ సమస్య ఉందని ఎటువంటి ఆధారాలు లేవు. ఎందుకంటే వీరికి అలాంటి ఏ చిన్న సూచనలు కనబడలేదు. కిడ్నీలో రాళ్ళు వీరికి పెద్ద సమస్యగా ఉంటాయి మరియు చికిత్స చేయకపోతే మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తుంది.



కిడ్నీ రాళ్ళు అంటే ఏమిటి?

కిడ్నీ రాళ్ళు అంటే ఏమిటి?

కిడ్నీలో రాళ్ళు , మూత్రపిండాలలో ఏర్పడే ఒక రకమైన కఠినమైన పదార్థం. ఇవి బయట నుండి వచ్చి చేరిన పదార్థం కాదు. మన ప్రతి నిత్యం సేవించే లవణాలు మరియు ఖనిజాల యొక్క "కాల్షియం ఆక్సలేట్" అనే పదార్థమే ఇలా ఘన రూపంలోకి మార్చబడతాయి. ఈ ఖనిజ లవణాలు మూత్ర నాళాల్లో చేరి మలినాలను మూత్రపిండాల నుండి విడుదల చేయకుండా అడ్డుకుంటాయి. ఇది మన శరీరానికి చాలా బాధను కలిగిస్తుంది మరియు అనారోగ్యాలు మొదలవుతాయి. మూత్రపిండాల్లోని రాళ్ళు మూత్రాశయం గుండా వెళ్ళాలి మరియు బయటకు వెళ్ళేటప్పుడు చాలా బాధాకరంగా ఉంటాయి. మూత్రపిండంలో కనిపించే ఈ రకమైన రాళ్లను వైద్య భాషలో "కాల్సీ" లేదా "యురోలిథియాసిస్" పిలవబడుతుంది.

మూత్రపిండంలో రాళ్ల ఉత్పత్తికి ప్రధాన కారణం ఏమిటో మీకు తెలుసా?

మూత్రపిండంలో రాళ్ల ఉత్పత్తికి ప్రధాన కారణం ఏమిటో మీకు తెలుసా?

మన శరీరం రక్తం మరియు నీటితో నిండి ఉంటుంది. రెండూ ద్రవ రూపం కాబట్టి మనం తీసుకునే ఆహారంలో ఉప్పు మరియు ఖనిజాల సమ్మేళనాలు త్వరగా జీర్ణమవుతాయి మరియు మిగిలిన మలినాలు మూత్ర మార్గము గుండా వెళతాయి. అందరిలోనూ ఇదే ప్రక్రియ జరుగుతుంది. మనిషి నీటి తీసుకోవడం తగ్గించినప్పుడు ఉప్పు మరియు ఖనిజాల సమ్మేళనాలు దగ్గరకు వచ్చి కొన్నిసార్లు కలిసి ఉండి మూత్రపిండాలలో (కిడ్నీలలో)ఘనరూపంగా ??ఏర్పడతాయి. వీటిని కిడ్నీ స్టోన్స్ అని పిలుస్తారు. కొన్ని సందర్భాల్లో చిన్న రాళ్ళు ఎటువంటి లక్షణాలను చూపించకుండా శరీరం నుండి బయటకు వచ్చేస్తాయి. అయితే కొన్నిసార్లు పెద్ద రాళ్ళు మూత్రపిండాలను వదలకుండా బాధాకరంగా ఉంటాయి.

కాబట్టి మూత్రపిండాల్లో రాళ్లకు ఎలాంటి చికిత్స ఇస్తారు?

కాబట్టి మూత్రపిండాల్లో రాళ్లకు ఎలాంటి చికిత్స ఇస్తారు?

మూత్రపిండాలలో రాళ్ళు ఉన్నాయని మీకు తెలిసిన వెంటనే ఒక్కసారిగా గుండె జల్లు మంటది. ఎందుకంటే మీరు ఎప్పుడూ విననటువంటి ఒక భయంకరమైన విషయం కాబట్టి. కానీ భయపడాల్సిన అవసరం లేదు. మనిషి ఎంత ధైర్యంగా అంటాడో అంతే వీలైనంత త్వరగా సమస్యను నయం చేసుకోవచ్చని వైద్యులు చెబుతు?న్నారు. మొదట ఈ విషయం గురించి వైద్యులు మీతో చెప్పినప్పుడు భయపడకూడదు. ముఖ్యంగా నేటి ఆధునిక యుగంలో చికిత్సకు కొరతేముంది? మూత్రపిండాల్లో రాళ్లను సులభంగా కరిగించే ద్రవరూపంలోని మందులు ఇప్పటికే కనుగొనబడ్డాయి. ఈ విషయంలో హోమియోపతి నివారణలు కూడా బాగా పనిచేస్తాయి. మీరు ఆహారం మార్పులు చేసుకుంటే ఈ సమస్య ఏర్పడకుండా నిరోధించవచ్చు.

మీరు ప్రతి రోజూ తాగే నీరు మీ మూత్రపిండాల(కిడ్నీల)ఆరోగ్యాన్నికాపాడుతుంది..

మీరు ప్రతి రోజూ తాగే నీరు మీ మూత్రపిండాల(కిడ్నీల)ఆరోగ్యాన్నికాపాడుతుంది..

మనిషి జీవితానికి అవసరమైన పదార్థాలలో నీరు ఒకటి మరియు అందరికీ సులభంగా లభిస్తుంది. అందుకే మనిషి ఎంత ఎక్కువ నీరు సేవిస్తే అంత మంచిది. శరీరం లోపలి జీర్ణక్రియ సరిగా పనిచేస్తుంది మరియు మన ఆహారంలో తీసుకునే విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు మరియు కార్బోహైడ్రేట్లు మన శరీరం సరిగ్గా ఉపయోగించుకుంటాయి. 12 గ్లాసుల నీరు తీసుకోవడం ఆరోగ్యానికి ఉత్తమ పరిష్కారం. నీరు ఎక్కువగా తాగడం వల్ల మన మూత్రనాళాల్లో ఉన్న అతి చిన్న రాళ్ళను విజవయంతంగా బయటకు విసర్జించపబడేలా చేస్తుంది.




నిమ్మరసం లేదా లెమన్ జ్యూస్ మీ మూత్రపిండాల ఆరోగ్యానికి రక్షక కవచంనిమ్మరసం లేదా లెమన్ జ్యూస్ మీ మూత్రపిండాల ఆరోగ్యానికి రక్షక కవచంఅవును నిమ్మరసం నిజంగా మూత్రపిండాల్లో రాళ్లతో బాధపడేవారికి రామ బాణం. నిమ్మకాయలోని "సిట్రేట్" కంటెంట్ మన శరీరంలో కాల్షియం ఖనిజ గట్టిపడటాన్ని సులభంగా నిరోధిస్తుంది. అందువల్ల మీరు అల్పాహారం ముందు ఖాళీ కడుపుతో ఒక గ్లాసు నిమ్మరసం తాగడం ప్రాక్టీస్ చేస్తే మీరు కిడ్నీ స్టోన్స్ సమస్యను నివారించవచ్చు.తులసీ దళాలు లేదా తులసి మొక్క నుండి సేకరించిన ఆకులు మీ మూత్రపిండాలకు మంచి స్నేహితుడుతులసీ దళాలు లేదా తులసి మొక్క నుండి సేకరించిన ఆకులు మీ మూత్రపిండాలకు మంచి స్నేహితుడుతులసి ఆకులోని కొన్ని పదార్థాలు మన శరీరంలోని "యూరిక్ యాసిడ్" ను స్థిరీకరించడంలో విజయవంతమయ్యాయని కొన్నిపరిశోధనలలో కనుగొన్నారు. యూరిక్ యాసిడ్ స్థాయిలు స్థిరంగా ఉంటే మూత్రపిండాలలో రాళ్ల నిర్మాణం తగ్గుతుంది. విషపూరిత ఆకులోని కొన్ని అంశాలు మన శరీరం యొక్క "యూరిక్ యాసిడ్" స్థాయిలను స్థిరీకరించగలిగాయని భౌతిక పరిశోధనలో తేలింది. యూరిక్ యాసిడ్ స్థాయిలు స్థిరంగా ఉన్నప్పుడు, మూత్రపిండాలలో రాళ్ల నిర్మాణం తగ్గుతుంది. తులసి ఆకులలో "ఎసిటిక్ యాసిడ్" కంటెంట్ ఉన్నందున మూత్రపిండాల్లో రాళ్లను కరిగించడంలో ఇది గొప్ప పాత్ర పోషిస్తుంది. ప్రతిరోజూ ఒక టీస్పూన్ తులసి రసం తినడం వల్ల మీ కిడ్నీ ఆరోగ్యం మెరుగుపడుతుంది.మీ ఇంటిల్లిపాదికి డాక్టర్ ఆపిల్ సైడర్ వెనిగర్

మీ ఇంటిల్లిపాదికి డాక్టర్ ఆపిల్ సైడర్ వెనిగర్ఆపిల్ సైడర్ వెనిగర్ లోని "ఎసిటిక్ యాసిడ్" కంటెంట్ తులసి ఆకుతో సమానంగా ఉంటుంది. మీరు భోజనానికి ముందు ప్రతిరోజూ ఒక టేబుల్ స్పూన్ ఆపిల్ సైడర్




వెనిగర్ ను నీటితో కలిపి సేవిస్తే మీకు కిడ్నీలో రాళ్ళు ఉంటే శరీరంలో చాలా త్వరగా కరిగిపోయేలా చేస్తుంది.వీట్‌గ్రాస్ రసం లేదా గోధుమ గడ్డి రసంవీట్‌గ్రాస్ రసం లేదా గోధుమ గడ్డి రసంగోధుమలు మనిషి ఆరోగ్యాన్ని కాపాడుటలో గతంలో నుండే తనదైన లక్షణాన్ని కొనసాగిస్తూ వస్తోంది. డయాబెటిస్ ఉన్నవారికి గోధుమ పిండి వాడటం వలె గోధుమ గడ్డి మూత్రపిండాల రాళ్లకు కూడా ఉపయోగపడుతుంది. అటువంటి సమస్యకు పిల్ లేదా పౌడర్ బదులు గోధుమ గడ్డి రసం తీసుకుంటే, మూత్రంలో రాళ్ళు చాలా త్వరగా కరిగిపోతాయి. గోధుమ గడ్డిలో "యాంటీఆక్సిడెంట్లు" ఉండటం మూత్ర నాళంలో మూత్రపిండాల్లో రాళ్ళు పేరుకుపోవడాన్ని పూర్తిగా నిరోధిస్తుంది. చూశారుగా !!! మన ఇంట్లో మనకు అవసరమైన వెంటనే ఏఏ వైద్యులు ఉన్నారో. అందుకే పై సూచించిన ఆహారపదార్థాలన్నింటినీ తినండి మరియు మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి




# కేన్స్ లో విశ్వంభర ఎపిక్ బుక్!




ఇండియన్ మైథాలజీకి ఆధునిక టెక్నాలజీ కలగలిపి రూపొందుతున్న భారీ సినిమాగా విశ్వంభర ఇప్పటికే ఆసక్తి రేపుతోంది. మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్ ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో కూడా దృష్టిని ఆకర్షిస్తోంది. తాజాగా కేన్స్ ఫిలిం ఫెస్టివల్ వేదికగా ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రమోట్ చేయడం మెగా ఫ్యాన్స్‌కి డబుల్ ట్రీట్‌గా మారింది. ఈ ఇంటర్నేషనల్ స్టేజ్‌లో 'విశ్వంభర' ప్రాజెక్ట్‌పై ప్రత్యేక ప్రెజెంటేషన్ ఇస్తూ, నిర్మాత విక్రమ్ రెడ్డి ఓ ఎపిక్ బుక్‌ను ఆవిష్కరించారు. ఇందులో సినిమా థీమ్, దాని వెనక ఫిలాసఫీ, ఇండియన్ మైథాలజీ ఎలిమెంట్స్, అలాగే విజువల్ సేకరణలు, ఆర్ట్ వర్క్‌లు ప్రస్తావించబడ్డాయి. సినిమాను ప్రెజెంట్ చేసే విధానం గ్లోబల్ ఆడియెన్స్‌కి కూడా ఆకర్షణీయంగా ఉండేలా పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ బుక్ ప్రస్తుతం "విశ్వంభర పుస్తకం లోపల ఏముంది?" అనే క్యూరియాసిటీకి కారణమవుతోంది. ఈ సందర్భంగా మూవీ ఎఈచీ అంశాలపై కూడా సమాచారం వెల్లడించారు. ప్రముఖ హాలీవుడ్ వీఎఫ్ఎక్స్ స్టూడియోల సహకారంతో ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు దాదాపుగా 90 శాతం పూర్తయ్యాయని విక్రమ్ చెప్పారు. సినిమా మొత్తం ప్రామాణికంగా రూపొందించబడుతోంది. 2025లో తెలుగు సినిమా మార్కెట్‌ను ఈ సినిమా కొత్త స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉందన్న టాక్ టోలీవుడ్లో వినిపిస్తోంది. కీరవాణి సంగీతం ఈ సినిమాకి మరో హైలైట్. ఇప్పటికే విడుదలైన రామా రామా సాంగ్ మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. చిత్రంలో త్రిష కథానాయికగా, అశికా రంగనాథ్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా విడుదల తేదీపై అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనుంది. పోస్టర్‌ల నుంచి టీజర్, బుక్ రిలీజ్ వరకు ప్రతి అప్‌డేట్ వేర్వేరు రేంజ్‌లో చర్చనీయాంశమవుతుండగా, ఇక రిలీజ్ ప్రోమోషన్స్ ఎలా ఉంటాయో అన్న ఉత్కంఠతో ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. వశిష్ట దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ఫాంటసీ ఎపిక్ వెనుక జఒ క్రియేషన్స్ భారీ ప్లాన్ తో సాగుతోంది. ప్రత్యేకంగా గ్రాఫిక్స్ కోసమే 70 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలోనే రానున్నాయి. ఇక సినిమా విడుదల అనంతరం ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో చూడాలి.



# వార్ 2 : ఎన్టీఆర్ నెట్టాల్సిందే..?

బాలీవుడ్‌లో అత్యంత భారీగా రూపొందుతోన్న స్పై యూనివర్స్ సినిమా వార్ 2 పై తెలుగులో అభిమానుల అంచనాలు మొదట్లో బాగానే ఉండేవి. హృతిక్ రోషన్ ఎన్టీఆర్ కాంబినేషన్, అగ్ర నిర్మాణ సంస్థ యష్‌రాజ్ ఫిలింస్ బ్యానర్, స్పై యాక్షన్ నేపథ్యంలో అటు నేషనల్‌గా ఇటు తెలుగు మార్కెట్లోనూ సినిమాపై ఆసక్తి నెలకొంది. కానీ తాజాగా విడుదలైన టీజర్ మాత్రం అందరినీ నిరాశపరిచింది. హృతిక్ స్టైలిష్‌గా కనిపించాడనే దానికంటే ఎన్టీఆర్ పై చూపించిన విజువల్స్, డైలాగ్ డెలివరీపై సోషల్ మీడియాలో భారీగా నెగటివ్ కామెంట్లు రావడం షాక్‌కు గురిచేసిందిలోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో వస్తోన్న కూలి బజ్ మాత్రం టాప్ గేర్‌లో ఉంది. "100 డేస్ టు కూలి" వీడియోతో మొదలైన ప్రమోషన్, అనిరుధ్ నేపథ్య సంగీతం, రాజనీ గెటప్.. ఇవన్నీ కలిసి ఈ సినిమాకు పెద్దగా పాజిటివ్ బజ్ తీసుకొచ్చాయి. అలాగే నాగార్జున క్రేజ్ తో కూడా హైప్ గట్టిగానే ఎక్కించారు. ముఖ్యంగా తమిళంతో పాటు తెలుగులోనూ కూలీ ప్రమోషన్ స్పీడ్ పెరిగిపోతుండటం గమనార్హం. ఒక వేళ ఇలాగే కొనసాగితే కూలీ తెలుగు బాక్సాఫీస్ వద్ద వార్ 2 ని దాటేస్తుందనే మాట వినిపిస్తోంది. ప్రస్తుతం స్పష్టంగా కనిపిస్తున్నది.. వార్ 2 కు తెలుగు మార్కెట్లో హైప్ లోపిస్తున్న విషయం. హృతిక్ నేమ్‌కి ఉత్తరాదిలో మార్కెట్ ఉన్నా, సౌత్‌లో మాత్రం ఎన్టీఆర్ మీదే పూర్తి భారం పడింది. కాబట్టి ఈ నెగటివ్ ట్రెండ్‌ను తిరగమొయ్యాలంటే ఇక నుండి ఎన్టీఆర్ స్వయంగా ప్రమోషన్ బాధ్యతలు చేపట్టాల్సిన అవసరం ఉంది. కేన్స్ ఫెస్టివల్‌లో జాన్వీ సంతోషం, దుఃఖం టీజర్ విఫలమైన నేపథ్యంలో ట్రైలర్‌తో పెద్ద ఎఫెక్ట్ తీసుకురావడమే ఒక్కటే మార్గం. ఆపై మీడియా ఇంటర్వ్యూస్, ఈవెంట్స్, సోషల్ మీడియా అప్‌డేట్స్.. అన్ని దశల్లోనూ ఎన్టీఆర్ ప్రమోషన్ లో ముందుండాలి. ఈ సినిమా ఎన్టీఆర్‌కు ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్. బాలీవుడ్ లో ఫుల్ స్కేల్ ఎంట్రీగా ఈ సినిమాను చూడటం, ఆ స్థాయిలో తన పాత్రకు ప్రాముఖ్యత రావాలన్నదే అభిమానుల ఆశ. కానీ మొదటి మెట్టు అయిన టీజర్ అంచనాలు అందుకోలేకపోవడం ఇప్పుడు ప్రమోషన్ వైపు మరింత శ్రద్ధ అవసరమని చెబుతోంది. ఇక యష్‌రాజ్ ఫిలింస్‌కు సౌత్ మార్కెట్లో ఎప్పటికప్పుడు మద్ధతిచ్చే ఎన్టీఆర్‌లాంటి స్టార్ అవసరం తప్పనిసరి. సాధారణంగా ఈ స్థాయిలో పాన్ ఇండియా సినిమాల్లో తెలుగు మార్కెట్ కోసం డిజైన్ చేసే స్పెషల్ ప్రెజెంటేషన్ ఉంటుంటుంది. కానీ వార్ 2 టీజర్ మాత్రం అక్కడే తడబడింది. ఇది తేలికగా తీసుకునే విషయం కాదు. ఇప్పుడైనా దర్శకుడు అయాన్ ముఖర్జీ, నిర్మాతలు, ఎన్టీఆర్ కలిసి భారీ స్ట్రాటజీతో ప్రమోషన్ స్ట్రాటజీ రూపొందించాలి. లేదంటే కూలీ ముందు వార్ 2 స్పీడ్ తగ్గే అవకాశాలున్నాయి. తెలుగులో సినిమాకి మిగిలిన హైప్ అంతా ఇప్పుడు ఎన్టీఆర్ మీదే ఆధారపడి ఉంది.




# జాన్వీని ఇకపై విమర్శించరు... మొత్తం మారుతుంది!

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలిగా జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయినా హిందీలో సరైన హిట్ పడలేదు. తెలుగులో దేవర సినిమాతో ఎంట్రీ ఇచ్చి పర్వాలేదు అనిపించుకుంది. అయితే జాన్వీ కపూర్ కేవలం వారసత్వం వల్ల, అందాల ఆరబోత వల్ల మాత్రమే కెరీర్‌లో కొనసాగుతుందని, నటన ప్రతిభ చూపించడంలో జాన్వీ కపూర్ ప్రతి సినిమాతోనూ విఫలం అయిందని విమర్శిస్తున్న వారు చాలా మంది ఉన్నారు. జాన్వీ కపూర్ నటన విషయంలో కెరీర్ ఆరంభం నుంచి విమర్శలు ఎదుర్కొంటుంది. కేవలం గ్లామర్ షో కారణంగా ఆఫర్లు సొంతం చేసుకుంటుంది అంటూ విమర్శిస్తూ వస్తున్నారు. తాజాగా జాన్వీ కపూర్ 'హోమ్ బౌండ్' సినిమాలో నటించింది. ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించింది. వీరిద్దరు గతంలో ధడక్ సినిమాలో నటించాడు. ఆ సినిమా కమర్షియల్‌గా నిరాశ పరచినా కూడా ఇద్దరికీ మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. మళ్లీ ఇన్నాళ్ల తర్వాత వీరి కాంబోలో సినిమా అనగానే అంచనాలు, ఆసక్తి పెరిగింది. అంచనాలు, ఆసక్తికి తగ్గట్లుగానే సినిమా ఉ ంటుందని మేకర్స్ మొదటి నుంచి చెబుతూ వస్తున్నారు. తాజాగా ఈ సినిమా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించగా స్టాండింగ్ ఒవేషన్ దక్కింది. విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న ఈ సినిమా కమర్షియల్‌గా విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం అనే నమ్మకంతో మేకర్స్ ఉన్నారు. సినిమా ప్రమోషన్‌లో భాగంగా దర్శకుడు నీరజ్ మాట్లాడుతూ... ఇప్పటి వరకు జాన్వీ కపూర్ ఎన్నో విమర్శలు ఎదుర్కొంది. అయితే ఈ సినిమా విడుదల అయ్యాక ఆమెను విమర్శించిన వారే ప్రశంసిస్తారు. సినిమా కోసం జాన్వీ కపూర్ పడ్డ కష్టం అంతా ఇంతా కాదు. ఆమె నటనను ఉద్దేశించి గతంలో విమర్శించిన వారు ఈ సినిమాను చూసిన తర్వాత కచ్చితంగా షాక్ అవుతారు. ఆమెలోని నిజమైన నటిని ఈ సినిమాతో గుర్తిస్తారు. ఈ సినిమాతో ఆమె సామర్థ్యం సైతం బయట పడుతుంది. హోమ్ బౌండ్ కథ చెప్పిన వెంటనే జాన్వీ కపూర్ చేసేందుకు ఒప్పుకుంది. ఒక సీరియస్ స్టోరీని ఆమె చేసేందుకు ఒప్పుకోవడంతోనే ఛాలెంజ్‌ను స్వీకరించినట్లు అయిందని అన్నాడు.ఒక మారుమూల ప్రాంతానికి చెందిన కథ ఇది. ఆ ప్రాంతంకు చెందిన ఇద్దరు స్నేహితులు గుర్తింపు, గౌరవం దక్కించుకోవడం కోసం పోలీసు ఉద్యోగాన్ని సంపాదించాలని నిర్ణయించుకుంటారు. అందుకోసం వారు ఏం చేస్తారు, ఆ క్రమంలో ఇద్దరు ఎదుర్కొన్న మానసిక, శారీరక సంఘర్షణ ఏంటి అనేది ఈ సినిమాలో చూపించారు. జాన్వీ కపూర్‌తో పాటు ఇషాన్ ఖట్టర్ సైతం అద్భుతమైన ఎమోషన్స్‌ను కనబర్చి ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేయబోతున్నట్లు మేకర్స్ చెబుతున్నారు.





# రెండేళ్ల దాకా భాగ్య శ్రీ బిజీ బిజీ..!



ఏ ముహూర్తాన తెలుగు తెరకు పరిచయం అవ్వాలని అనుకుందో కానీ ఇప్పుడు ఆమె నెక్స్ట్ స్టార్ హీరోయిన్ గా అవతరించబోతుంది. వరుస స్టార్ ఛాన్స్ లు ఆమెకు వస్తున్నాయి. ఇంతకీ ఎవరా లక్కీ హీరోయిన్ అని అనుకుంటున్నారు కదా ఇంకెవరు ఆమె మన భాగ్యం అదే అండి భాగ్య శ్రీ బోర్స్. బాలీవుడ్ లో ఒక సినిమా చేసిన ఆమె మన డైరెక్టర్ హరీష్ శంకర్ దృష్టిలో పడింది. ఆయన సినిమాల్లో హీరోయిన్స్ కి మంచి క్రేజ్ ఉ ంటుంది. అంతేకాదు హరీష్ శంకర్ హిట్ ఇచ్చిన హీరోయిన్స్ కెరీర్ టాప్ రేంజ్ కి వెళ్తుంది. శృతి హాసన్, పూజా హెగ్డే లాంటి హీరోయిన్స్ కి మొదటి బ్రేక్ ఇచ్చిన డైరెక్టర్ ఆయనే. భాగ్య శ్రీ ని కూడా మిస్టర్ బచ్చన్ సినిమాతో పరిచయం చేసిన హరీష్ శంకర్ ఆమె లోని గ్లామర్ యాంగిల్ తో ఆడియన్స్ ని ఫిదా చేశాడు. ఐతే మిస్టర్ బచ్చన్ సినిమా కమర్షియల్ గా వర్క్ అవుట్ కాలేదు. అయినా సరే భాగ్య శ్రీకి వరుస అవకాశాలు వచ్చాయి. ప్రస్తుతం అమ్మడు మూడు క్రేజీ సినిమాలతో బిజీగా ఉంది. అందులో ఒకటి విజయ్ దేవరకొండ కింగ్డమ్ కాగా మరోటి ఎనర్జిటిక్ స్టార్ రామ్ తో చేస్తున్న ఆంధ్రా కింగ్ తాలూకా ఉంది. ఈ రెండిటితో పాటు దుల్కర్ సల్మాన్ రానా నటిస్తున్న కాంత సినిమా కూడా తెలుగు, తమిళ భాషల్లో బైలింగ్వల్ మూవీగా వస్తుంది. ఈ 3 సినిమాలతో భాగ్య శ్రీ ఆడియన్స్ కు మరింత దగ్గర కానుంది. ఐతే ఈమధ్య ఒక సినిమా కోసం భాగ్య శ్రీని దర్శక నిర్మాతలు కలిస్తే మరో ఆరు నెలల దాకా ఏమి చెప్పలేనని అన్నదట. ఆల్రెడీ అమ్మడికి మరో రెండు సినిమాలు లైన్ లో ఉన్నాయి. సో హిట్ లేకపోయినా సక్సెస్ ఖాతా తెరవకపోయినా కూడా భాగ్య శ్రీ డిమాండ్ అలా ఉంది. భాగ్య శ్రీ మూమెంట్ చూస్తుంటే తప్పకుండా టాలీవుడ్ లో టాప్ హీరోయిన్ గా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్టార్ మెటీరియల్ అయిన ఈ అమ్మడిని మన మేకర్స్ ఏమేరకు ఆమె టాలెంట్ వాడుకుంటారన్నది చూడాలి. రాబోతున్న మూడు ఒక్కటి హిట్టు పడినా కూడా భాగ్య శ్రీని ఆపడం ఎవరి వల్లా కాదని చెప్పొచ్చు.

# వెయ్యి కోట్ల స్కామ్.. హీరోయిన్ కు 35 లక్షలు?

తమిళనాడు రాష్ట్రంలో టాస్మాక్ (ఁయాఓంఅ) వ్యవస్థలో చోటుచేసుకున్న భారీ లిక్కర్ కుంభకోణం ఇప్పుడు తమిళ పరిశ్రమను కదిలిస్తోంది. దాదాపు 1000 కోట్ల ఈ కుంభకోణం వెలుగులోకి రావడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇఆ) అధికారులు నిర్వహించిన దాడుల్లో కొన్ని సంచలన విషయాలు బయటపడినట్టు సమాచారం. ఇందులో కొంతమంది ప్రముఖుల పేర్లు చర్చకు రావడం, తద్వారా నటి కయాదు లోహర్ పేరు కూడా మీడియాలో ప్రస్తావించబడడం ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. తాజాగా చెన్నైలో జరిగిన ఈడీ దాడుల్లో పలువురు కీలక వ్యక్తులను విచారించగా, వారిలో కొందరు సినీ రంగానికి సంబంధాలున్నట్లుగా పేర్కొన్నారని సమాచారం. ముఖ్యంగా కయాదు లోహర్ అనే యువ నటి టాస్మాక్ లిక్కర్ డీలింగ్‌కు సంబంధించి హై ప్రొఫైల్ పార్టీల్లో పాల్గొన్నారని, అందుకు రూ.35 లక్షలు చెల్లించారని ఆరోపణలు వెలువడుతున్నాయి.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**